RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.
సంపుటి: 16 | సంచిక : 39 | ఆదివారం 17. 5. 2026 | ఎడిటర్ : జెరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపు..

## విశ్వాస ఘాతుకం: రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ తెలంగాణ వాణి)**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సామాన్యుల పాలిట పిడుగుపాటులా మారిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు పెరుగుతాయని, అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం పడుతుందన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. మోదీ సర్కార్ అసమర్థ పాలన, అనాలోచిత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని విమర్శించారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందన్నారు.

ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధాన్ని సాకుగా చూపించి.. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం సామాన్యుల నడ్డి విరచడమేనని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని చెప్పుకొంటున్న మోదీ ప్రభుత్వం.. ధరల పెంపును ఎలా సమర్థించుకుంటుందని ప్రశ్నించారు. ధరలు పెంచబోమని ఎన్నికలకు ముందు పదేపదే చెప్పి.. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవక ముందే.. బాదుడు మొదలు పెట్టిందని ధ్వజమెత్తారు. ఇది విశ్వాస ఘాతుకమేనన్నారు. పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటమే ఎస్ఐఆర్ లక్ష్యం

## చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి

హైదరాబాద్: వచ్చే నెల 15 నుంచి తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ మొదలవుతుందని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. "బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారు. ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు అందుతాయి. ఒకటి పూర్తి చేసి మళ్లీ బీఎల్‌వోలకు ఇవ్వాలి. ఇంకో ఫామ్‌ను ఓటరు దగ్గరే అక్‌నాలెడ్జ్ ఫామ్‌గా ఉంచుకోవచ్చు. ఆన్‌లైన్‌లో జశేవతీం.వఎఱ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశం ఉంది. పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫామ్‌లు సేకరించి.. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తాం. ఓటరు జాబితా ముసాయిదాను రాజకీయ పార్టీలకు ఇస్తాం. వెబ్‌సైట్‌లోనూ పెడతాం. జులై 31న డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తాం. దీనిపై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలపొచ్చు. అభ్యంతరాలు పరిశీలించాక అక్టోబరు 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తాం. రాష్ట్రంలో



చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగింది. దాదాపు 25 ఏళ్లకు మళ్లీ ఈ ప్రక్రియ జరగనుంది. ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటమే ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశం"అని సుదర్శన్‌రెడ్డి తెలిపారు.



## వాటిని వక్రీకరించారు

**ఢిల్లీ (తెలంగాణ వాణి)**

ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని సుప్రీంకోర్టు (ాబజూతీవఎవ జశీబతీ) ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. నకిలీ, బోగస్ డిగ్రీలతో ఈ వృత్తిలోకి వచ్చేవారిని ఉద్దేశిస్తూనే తాను ఆ వ్యాఖ్యలు చేశానని అన్నారు. మీడియాలోని ఓ వర్గం వాటిని వక్రీకరించిందన్నారు. భారతీయ యువత పట్ల ఎంతో గర్వపడుతున్నానని పేర్కొంటూ సీజేఐ ఓ ప్రకటన విడుదల చేశారు. "నిన్న ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను మీడియాలోని ఓ వర్గం వక్రీకరించిన తీరును చదివి ఎంతో బాధపడ్డా. నకిలీ, బోగస్ డిగ్రీలతో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించే వారిని ఉద్దేశిస్తూ ఆ విమర్శలు చేశాను. ఇలాంటి వ్యక్తులే.. మీడియా, సోషల్ మీడియాతోపాటు ఇతర రంగాల్లో చొరబడ్డారు. అందుకే వారిని పరాన్నజీవులుగా చెప్పాను. మన దేశ యువతను విమర్శించానని చెప్పడం పూర్తిగా నిరాధారమైనది. దేశ యువతను చూసి ఎంతో గర్వపడుతున్నా. నాపట్ల వారికి గౌరవ మర్యాదలు ఉన్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

## 2027 చివరికల్లా దేవాదుల ప్రాజెక్టు పూర్తి: మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్ తెలంగాణ వాణి)**

2027 చివరికల్లా దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. 38.16 టీఎంసీలతో తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాలకు నీరు అందిస్తామని 8 జిల్లాలతో పాటు కరీంగనర్ జిల్లాలో 5.57 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుదని చెప్పారు. దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతిపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ రెడ్డి, సీతక్క సమీక్షించారు. ప్రజాప్రతినిధులు, ఇంజినీర్లతో ఈ సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. దేవాదుల ప్రాజెక్టుపై ఇప్పటి వరకు పెట్టిన ఖర్చు రూ. 14,422 కోట్లు అని ఇప్పటి వరకు 87.70 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. మరో రూ. 3,978 కోట్లతో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రణాళిక చేస్తున్నామన్నారు.

## భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లు.. యూరప్ మొత్తం కలిపినా 64 కోట్ల మంది లేరు

### ప్రధాని నరేంద్రమోదీ

**ఢిల్లీ (తెలంగాణ వాణి)**

భారతదేశంలో 90 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 64 కోట్ల మంది ఓటు వేశారని.. యూరప్ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని వ్యాఖ్యానించారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ఆయన హేగ్ నగరంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధానికి అక్కడ సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని హేగ్ నగరం



భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉన్నదని, నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు.

## బండి భగీరథ్ పోక్సో కేసు: మేడ్చల్ కోర్టులో బాధితురాలు



**హైదరాబాద్ తెలంగాణ వాణి)**

బండి భగీరథ్ పోక్సో కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శనివారం బాధితురాలు మేడ్చల్ కోర్టుకు హాజరైంది. మెజిస్ట్రేట్ ఎదుట స్టేట్‌మెంట్ ఇచ్చింది. ఇప్పటికే రెండుసార్లు పోలీసులకు వాంగ్మూలం ఇవ్వగా, తాజాగా బాధితురాలితో పాటు తల్లి స్టేట్ మెంట్‌ను రికార్డు చేశారు. మరోవైపు ఇప్పటికే తన కుమార్తెను మద్యం సేవించమని బండి భగీరథ్ ఒత్తిడి చేసి.. ఆమె బలహీన స్థితిలో ఉన్న సమయంలో అనుచితంగా ప్రవర్తించాడని ఆమె ఇప్పటికే తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తన కుమార్తె చాలా రోజులు అవమానంగా.. మానసిక వేదనను అనుభవించిందని తెలిపారు. ఈ వ్యవహారంలో ప్రస్తుతం సిట్ దర్యాప్తు కొనసాగుతోందని.. నిజానిజాలు తప్పకుండా బయటికి వస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. తమ వద్ద వాట్సాప్ చాటింగ్‌లు, మెసేజ్‌లు, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఆధారాలు కూడా ఉన్నాయని ఆమె వెల్లడించారు. ఇదిలా ఉంటే.. ఈ కేసులో విచారణ నిమిత్తం రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయితే పోలీసుల విచారణకు భగీరథ్ గైర్హాజరయ్యారు. అతని ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని, పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. భగీరథ్ కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే తొలగించాలి

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**ఢిల్లీ (తెలంగాణ వాణి)**

నీట్- యూజీ పేపర్ లీక్ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. పేపర్ లీకేజీ వల్ల దాదాపు 22 లక్షల మందికి పైగా విద్యార్థులు పడిన కష్టం, వారి కలలు ఛిన్నాభిన్నమయ్యాయన్నారు. ఇందుకుగాను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రధానిగా మోదీ బాధ్యత తీసుకోవాలని అన్నారు. దేశంలో ఇంత జరుగుతున్నా.. ఈ విషయంపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వహించడంపై ఆశ్చర్యం వ్యక్తంచేశారు. భాజపా నేతలు, విశ్వవిద్యాలయ అధికారుల కుమ్మక్కయ్యి దేశ విద్యా వ్యవస్థను దెబ్బతీశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. యూనిర్సిటీల్లో వైస్ ఛాన్సలర్ల నియామకాలు యోగ్యత ఆధారంగా కాకుండా ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక అనుబంధం ఆధారంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో 80 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయని.. అవి రెండు కోట్ల మంది యువత భవిష్యత్తును నాశనం చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిసారి పేపర్ లీక్ మాఫియా ఎటువంటి శిక్షల్లేకుండా తప్పించుకుంటుంటే.. నిజాయతీపరులైన విద్యార్థులు మాత్రం శిక్ష అనుభవిస్తున్నారని అన్నారు. పేపర్ లీక్ ఆరోపణలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేశారు.




భానుడి భగభగలతో తెలుగు రాష్ట్రాల ప్రజలు అల్లాడుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. రాబోయే 5 రోజుల పాటు ఎండల తీవ్రత మరింత పెరగబోతోందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. హైదరాబాద్ లోనూ ఎండల ప్రభావం ఎక్కువగా ఉందని.. ఉద్యోగాలు, ఇతర పనుల కోసం బయటకు వచ్చే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. రెండు రాష్ట్రాల్లో రోజువారీ ఉష్ణోగ్రతలు 5 డిగ్రీల వరకు పెరిగాయి. ఉదయం 10 గంటలకే ఎండ తీవ్రత తట్టుకోవడం కష్టంగా మారింది.

విజయవాడలో ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకు చేరుకుంటున్నాయి. మార్చిలోనే మే నెల ఎండలను గుర్తు చేస్తున్నాయి. మధ్యాహ్నం వేళ ఎండ తీవ్రత, వేడి గాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇక తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సాధారణం కన్నా ఒక డిగ్రీ అధికంగా నమోదవుతుంది అంటూ హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 28, 29, 30వ తేదీల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతోంది. ఇక ఏప్రిల్ రెండో వారం నుంచి ఎండల తీవ్రత మరింత పెరగనుందని వెల్లడించింది. కాస్త చల్లటి వాతావరణం ఉండే హైదరాబాద్ లోనూ ఎండలు దంచికొడుతున్నాయి.

దక్షిణాది నుంచి తెలంగాణ వైపునకు వీస్తున్న గాలుల ప్రభావంతో గ్రేటర్ లో ఉక్కపోత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక ఎండ విషయంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మరీ అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న వేళల్లో బయటకు రావొద్దని, ఉదయం సాయంత్రం వేళల్లో పనులు చక్కబెట్టుకోవాలని చెబుతున్నారు. తప్పనిసరై మధ్యాహ్నం వేళలో బయటకు వెళ్లాల్సి వస్తే మంచి నీరు, కొబ్బరి నీరు, మజ్జిగ వంటి వాటిని దగ్గర ఉంచుకోవాలని.. తరుచూ నీరు తాగాలని సూచిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో పగటి పూటతో పాటు రాత్రి టెంపరేచర్లు సాధారణం కంటే ఎక్కువ నమోదవుతున్నాయి.

ఈ నెల 26న నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల మీదుగా కేరళ తీరాన్ని తాకుతాయని, అక్కడి నుంచి నాలుగైదు రోజుల్లో తెలంగాణలో ప్రవేశిస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇవాళ ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ అధికారి ధర్మరాజు తెలిపారు. మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణపేట జిల్లాల్లో 41-44 డిగ్రీలు, మిగతా జిల్లాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు చెప్పారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది.

## అవసరమైతే పార్టీ ఆఫీసులకు రంగులేస్తాం: మమతా బెనర్జీ



**ఢిల్లీ (తెలంగాణ వాణి)**

పశ్చిమబెంగాల్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ పరాజయం పాలైంది. ఎన్నికల్లో ఓటమిపై టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. పార్టీలో ఉండాలనుకునేవాళ్లు ఉండొచ్చని, వద్దనుకునేవాళ్లు వెళ్లిపోవచ్చని ఆమె పేర్కొన్నట్లు టీఎంసీ వర్గాలు తెలిపాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తాయనే ఊహాగానాలు వెలువడుతోన్న నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో కాళీఘాట్‌లోని తన నివాసంలో మమత సమావేశమయ్యారు. ఇందులో టీఎంసీ పధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ పార్టీ మళ్లీ పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. 'పార్టీ మారాలనుకునే వారిని వెళ్లనివ్వండి. నేను పార్టీని కొత్తగా మళ్లీ నిర్మిస్తాను. ఇందులోనే ఉండేవారు.. దెబ్బతిన్న పార్టీ కార్యాలయాలను పునర్నిర్మించండి. వాటికి రంగులు వేయండి. అవసరమైతే నేనూ రంగులు వేస్తాను. టీఎంసీ ఎప్పటికీ తల వంచదు. ప్రజల తీర్పును వారు దొంగిలించారు' అని దీదీ (ఘీఎఖ్ఘ దీఖఅవతీయవవ) తెలిపినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఆ తర్వాత టీఎంసీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఈ సమావేశానికి సంబంధించిన ఫొటోలు పోస్ట్ చేసింది. దీనికి 'టీఎంసీ ఒక కుటుంబంలా ఐక్యంగా నిలుస్తుంది. ప్రజల తీర్పును దోచుకునే వారి ముందు మేం ఎప్పటికీ తలవంచం. సత్యమే గెలుస్తుంది' అని రాసుకొచ్చింది. ఎన్నికల ఫలితాల తర్వాత కూడా ఆమె ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. చాలామంది ఇతర పార్టీలకు వెళ్తారని తనకి తెలుసన్నారు. అందుకు వారికి సొంత కారణాలు ఉండొచ్చని.. వెళ్లాలనుకునే వారిని తాను ఆపాలనుకోవడం లేదని వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో భూముల రేట్లకు రెక్కలు.. ఒక్కసారిగా రూ.15 లక్షలు పెంపు!

**హైదరాబాద్ తెలంగాణ వాణి)**

రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద కేంద్ర ప్రభుత్వ వాటాగా రావలసిన నిధులు ఇంకా రాలేదని వీటికోసం ఈ ఏడాది మార్చి నుంచి ఎదురుచూస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కేంద్రం ఒక్కో ఇంటికి సుమారు 1లక్షా13 వేల రూపాయిల వాటా విడుదల కావాల్సి ఉందని కేంద్రం నుంచి నిధుల వస్తాయన్న నమ్మకంతో ఇందిరమ్మ లబ్దిదారులకు ఫైనల్ బిల్ ఆపినట్లు చెప్పారు. ఇప్పటి వరకు కేంద్రం నుంచి గ్రామీణ ప్రాంతానికి ఒక ఇల్లు కూడా మంజూరు కాలేదన్నారు. శనివారం తన ఛాంబర్‌లో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా మాట్లాడిన ఆయన.. కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధుల కోసం పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు తాను కూడా ప్రయత్నిస్తున్నలు చెప్పారు.

## కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు





**నాగర్ కర్నూల్ జిల్లా, మే15 (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నామని మంత్రి వెల్లడి పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేదన్న మంత్రి డయాలసిస్ కేంద్రానికి నేటి నుంచి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. డయాలసిస్ రోగుల కోసం ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపిన ఆయన ఉచితంగా ఆధునిక వైద్య సేవలు, పరీక్షలు, నాణ్యమైన మందులు అందిస్తున్న ప్రభుత్వం డయాలసిస్ కేంద్రంలో అదనపు బెడ్లు, ఏసీలు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ రోగుల కోసం మరో అంబులెన్స్‌ను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడి రూ.22 కోట్లతో నిర్మించిన 100 పడకల నూతన ఆసుపత్రి భవనం త్వరలో ప్రారంభం పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు ఆసుపత్రి వద్ద రూ.5 లక్షలతో నూతన బస్ షెల్టర్ నిర్మాణం చేపడుతున్నామని స్థానిక ప్రజాప్రతినిధులు ఆసుపత్రిని నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు.

## తెలంగాణ ఉద్యమకారుల కమిటీ ఏర్పాటు పై హర్షం వ్యక్తం చేసిన ఉద్యమకారుల ఫోరం



**నిర్మల్ - భైంసా: మే16 (తెలంగాణ వాణి)**
తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలు, సేవలకు తగిన గుర్తింపు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడాన్ని నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హర్షం వ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేయాలనే దీర్ఘకాల డిమాండ్‌కు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం అభినందనీయమని ఫోరం అధ్యక్షులు డా.ముష్కం రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఉద్యమకారుల సేవలను గౌరవించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. కమిటీ పారదర్శకంగా పనిచేసి నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన గౌరవం, గుర్తింపు కల్పిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




**కుత్బుల్లాపూర్ మే 16 (తెలంగాణ వాణి)**
ఉచిత వైద్య సేవలు నిరుపేదలకు ఎంతో ఉపయోగపడతాయని బొంగునూరు కిషోర్ రెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 278 డివిజన్ గాజులరామారం, సుభాష్ చంద్రబోస్ నగర్ లోని 39వ ఉచితంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ కాలని వాసులు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అహ్మద్, షేక్ సల్మాన్, మహమ్మద్ షఫీ, మహమ్మద్ మోహిన్, కావాలి గణేష్, గంట శివారెడ్డి, పృథ్వీ, దేవేందర్ రెడ్డి, కిష్టారెడ్డి, బికెఆర్ ఫౌండేషన్ సభ్యులు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు డిజిటల్ పద్ధతిలోనే

### జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు



**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**
బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వాన్ని డిజిటల్ పద్ధతిలోనే నమోదు చేయాల్సి ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సి, ఎస్టి లకు క్రియాశీలక సభ్యత్వం రు.25, సాధారణ సభ్యత్వం రు.5 నిర్ణయించబడిదని పేర్కొన్నారు. అదే విధంగా బీసీ, ఓసి లకు క్రియాశీలక సభ్యత్వం రు.50, సాధారణ సభ్యత్వం రు.10 లుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మన పినపాక అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ డిజిటల్ సభ్యత్వ నమోదు పూర్తి చేసుకునేందుకుగాను నియోజకవర్గంలోని 245 బూతులలో ప్రతి బూతుకు ఐదుగురు కార్యకర్తల చొప్పున వారి పేర్లు, ఫోన్ నెంబర్లు పంపవలసిందిగా తాజా మాజీ మండల అధ్యక్షులను కోరారు. సభ్యత్వం కోసం ఎంపిక చేసే వారు ఖచ్చితముగా చదువుకొని ఉండాల్సి ఉంటుందన్నారు. అలాగే ఆండ్రాయిడ్ ఫోన్ కలిగి ఉండాల్సి ఉందన్నారు. ఫోన్ పే గాని, గూగుల్ పే గాని కచ్చితంగా ఉండాలన్నారు. ఈ ఎంపిక ప్రక్రియ రెండు రోజులలో పూర్తి చేసి, వారి పేర్లను, ఫోన్ నెంబర్లను, బూతు నెంబర్లను త్వరితగతిన పంపవలసిందిగా కోరుచున్నాను. ఈ ఎంపిక చేసిన వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో డిజిటల్ పద్ధతిలో సభ్యత్వ నమోదు ఎలా చేయాలనే దానిపై పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున మండల, పట్టణ తాజా మాజీ అధ్యక్షులు చొరవ తీసుకొని మంచివారిని ఎంపిక చేయవలసిందిగా కోరారు. ఎవరైనా స్వచ్ఛందంగా పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలి అనుకుంటే తనకుగాని, నా వ్యక్తిగత సహాయకుడు సాయినాథ్ కు గాని వాట్సాప్ ద్వారా మీ పేరు, ఫోన్ నెంబరు, బూత్ నెంబరు పంపవలసిందిగా కోరారు. నియోజకవర్గంలోని ఆండ్రాయిడ్ ఫోన్లు వాడే లీడర్లు కూడా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, డిజిటల్ సభ్యత్వ నమోదు చేసుకోవాలని ఆయన తన ప్రకటనలో పిలుపునిచ్చారు.

# ఉన్నత లక్ష్యాలతో విద్యార్థులు ముందుకు సాగాలి

**జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూల్, మే 15 (తెలంగాణ వాణి)**
నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లో వైభవంగా నిర్వహించిన విద్యా వారోత్సవాలు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జానపద కళారూపాలు, దేశభక్తి గీతాలు, నాటికలతో అలరించిన విద్యార్థులు గ్రామీణ విద్యార్థుల్లో అపార ప్రతిభ ఉందన్నారు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్. టిఎల్ఎం ప్రదర్శనలను తిలకించి విద్యార్థులను అభినందించిన కలెక్టర్ పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఇతర రంగాల్లోనూ రాణించాలని సూచన సాంస్కృతిక కార్యక్రమాలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్న కలెక్టర్ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్య ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. డిజిటల్ విద్య, స్మార్ట్ క్లాస్‌రూమ్స్‌తో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం విద్యార్థుల సమగ్రాభివృద్ధికి నైతిక విలువలు



కూడా అవసరమన్న కలెక్టర్ సరైన మార్గదర్శకత్వంతో గ్రామీణ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని వ్యాఖ్య వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, సైన్స్ ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచిన



విద్యార్థులకు బహుమతులు ప్రశంసాపత్రాలు, మెడల్స్ ను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు

- కరీంనగర్ సిపి గౌస్ ఆలం
- గోవుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం
- కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 6 చెక్‌పోస్టుల ఏర్పాటు
- హిందూ మత సంఘాల ప్రతినిధులతో సీపీ సమీక్షా సమావేశం

**కరీంనగర్ మే 16 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
రానున్న బక్రీద్ పండుగను పురస్క రించుకుని కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. శనివారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో విశ్వ హిందూ పరిషద్ బజరంగ్ దళ్, గోరక్ష ప్రముఖ్ తదితర హిందూ మత సంఘాల ప్రతినిధులతో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, పండుగ వేళ ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. పశువుల అక్రమ రవాణా లేదా గోవధకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా, తక్షణమే పోలీసులకు తెలియజేయాలే తప్ప చట్టాన్ని ఉల్లంఘించకూడదని హెచ్చరించారు. అలా కాదని చట్టాన్ని అతిక్రమిస్తే తెలంగాణ గోవధ నిషేధ, జంతు సంరక్షణ చట్టం,1977' ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు.

**గోవుల అక్రమ రవాణాపై పూర్తి నిషేధం - పటిష్ట నిఘా**
రాష్ట్రంలో గోవుల అక్రమ రవాణాను పూర్తిగా నిషేధించినట్లు సీపీ




తెలిపారు. పశువుల రవాణాకు సంబం ధించి నిబంధనలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. రవాణా చేసే పశువులకు సంబంధించి వెటర్నరీ డాక్టర్లు జారీచేసే‘ ఫిట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్’ పత్రాలు తప్పనిసరిగా తనిఖీ చేస్తారు.

**6 వ్యూహాత్మక ప్రాంతాలలో చెక్‌పోస్టులు**
పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్రవ్యా ప్తంగా 121 చెక్‌పోస్టులు, 52 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు పనిచేస్తున్నాయని కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేకంగా 6 చోట్ల చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు సీపీ వెల్లడించారు.

**చెక్‌పోస్టుల వివరాలు:**
1) కరీంనగర్ రూరల్ లోని ముగ్ధంపూర్, 2) కరీంనగర్ కొత్తపల్లి మండలం చింతకుంట, 3) చొప్పదండి మండలం ఆర్నకొండ, 4) గంగాధర మండలం తుర్కాసినగర్, 5) తిమ్మాపూర్ మండలం రేణికుంట, 6) హుజురాబాద్‌లోని పరకాల క్రాస్ రోడ్డు పరిధిలో



ఏర్పాటు చేసిన ఈ చెక్‌పోస్టుల వద్ద శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సరిపడా పోలీసు సిబ్బంది ని కేటాయించామని, రానున్న రెండు వారాల పాటు నిరంతరం మరింత పటిష్ట భద్రతను కొనసాగిస్తామని సీపీ తెలి పారు. చెక్‌పోస్టుల వద్ద అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. చట్టాన్ని ఉల్లంఘించి పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, రవాణాకు ఉపయోగించిన వాహనాలను కూడా సీజ్ చేస్తామని సీపీ హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రథమ ప్రాధాన్యతని, అందరూ పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, హిందూ సంఘాల పెద్దలు ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల అవగాహన సదస్సు

**ఎల్లారెడ్డి, మే 16 (తెలంగాణ వాణి)**
ఎల్లారెడ్డి మండలం కళ్యాణి గ్రామం సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఎల్లారెడ్డి మండల కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెల్ఫర్ బోర్డ్ ద్వారా సంక్షేమ పథకాలు నిజమైన పనిచేసే ప్రతి ఒక్క 14 రంగాల భవన నిర్మాణ కార్మికులు లబ్ధి పొందాలని, గ్రామంలో ప్రతి పనిచేసే ఒక్కరికి లేబర్ కార్డు ఉండాలని, కార్మికుల్లో చైతన్యం కలిగి మెలిసి ఉందామన్నారు. అదేవిధంగా ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలో భవన కార్మిక ప్రాంగణం, సొసైటీ దగ్గర బీడీ కాలనీ 12వ వార్డు. కార్మిక నాయకులు సమావేశమైనారు
వారు మాట్లాడుతూ. బాన్సువాడ పరిధిలో సహాయ కార్మిక అధికారి కార్యాలయంలో మధ్యవర్తుల ద్వారా నకిలీ లేబర్ కార్డులు జోరుగా



సాగుతుందన్నారు. వారిపై చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిజమైన పనిచేసే భవన నిర్మాణ కార్మికులకు. నష్టం. జరుగుతుందన్నారు కార్మిక అధికారులు సర్వే చేసి భవన నిర్మాణ పని చేసే కార్మికుడు కాకుండా లబ్ధి పొందితే అతనిపైన చట్ట పరంగా రికవరీ చేయాలి. మధ్యవర్తి పైన కఠినంగా శిక్షించాలి అన్నారు . ఈ యొక్క కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మహా మేస్త్రి మర్లు సాయిబాబు ఎల్లారెడ్డి మండల ఉపాధ్యక్షులు పెద్దబాలి సాయిలు మండల కోశాధికారి దుర్గా సింగ్ లక్ష్మణ్. ప్రధాన కార్యదర్శి కాంతారావు. కార్యదర్శి గణేష్. ప్రచార కార్యదర్శులు. కరీం చందు. సభ్యులు. సీనియర్ నాయకులు బాబు. శివాజీ. బాబు. సత్యనారాయణ. రాజు. తిరుపతి. మల్లికార్జున. బ్రహ్మయ్య. నిజమైన పనిచేసే కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన చర్యలు

**అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

**జయశంకర్ భూపాలపల్లి, మే 16 (తెలంగాణ వాణి**
) జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ అశోక్ కుమార్ సూచించారు. శనివారం గోర్లవీడు గ్రామంలోని వెంకటేశ్వర రైస్ మిల్లు, కొండంపేటలోని వెంకటేశ్వర ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లుల్లో ధాన్యం దిగుమతుల విధానం, నిల్వ పరిస్థితులు, నాణ్యత ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాల అమలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మిల్లుల్లో నిల్వ ఉంచిన ధాన్యం స్టాక్‌లను తనిఖీ చేసి, సంబంధిత రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రైతులు ప్రభుత్వంపై నమ్మకంతో ధాన్యాన్ని విక్రయిస్తున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని



మిల్ యాజమాన్యానికి సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, వాహనాలు ఎక్కువసేపు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అక్నాలెడ్జ్‌మెంట్‌లను వెంటనే క్లియర్ చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను ప్రతి మిల్లులో కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ధాన్యం నిల్వ, రవాణా, రికార్డు నిర్వహణలో ఎటు వంటి నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని హెచ్చరించారు. అదే విధంగా జిల్లాలో టాబ్ ఎంట్రీల ప్రక్రియను ప్రతిరోజూ క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా సహకార అధికారిని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన 100 శాతం టాబ్ ఎంట్రీలు 24 గంటలలోపు నమోదు అయ్యేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న టాబ్ ఎంట్రీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, సోమవారం నాటికి కనీసం 90 శాతం ఎంట్రీలు పూర్తి అయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి అవాంతరాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో జిల్లా సివిల్ సప్లైస్ అధికారి కిరణ్ కుమార్, జిల్లా మేనేజర్ రాములు, అసిస్టెంట్ సివిల్ సప్లైస్ అధికారి వేణు, సివిల్ సప్లైస్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి

**ఎమ్మెల్సీ రవీందర్రావును సత్కరించిన బిఆర్ఎస్ నేతలు అన్వర్ పాషా, సయ్యద్ జానీ**

**కొత్తగూడెం మే 16 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా సభ్యత్వ నమోదు ఇన్చార్జ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ భవన్‌లో నిర్వహించిన పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సభ్యత్వ నమోదు అవగాహన సదస్సు నిమిత్తం జిల్లా పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావును ఉర్దూ ఘర్ మాజీ చైర్మన్ అన్వర్ పాషా, 57వ డివిజన్ మైనారిటీ సీనియర్ నాయకులు సయ్యద్ జానీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతం, మైనారిటీల సభ్యత్వ నమోదుపై ఎమ్మెల్సీతో వారు చర్చించారు.



## కొల్లూరులో ఘనంగా శనీశ్వర జయంతి వేడుకలు

**తెల్లాపూర్, మే 16 (తెలంగాణ వాణి)**



తెల్లాపూర్ మండలం కొల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఈరోజు శనీశ్వర జయంతి (శని అమావాస్య) సందర్భంగా శనీశ్వర స్వామివారికి విశేష అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా తైలాభిషేకం, పుష్పార్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శనివారం రోజునే శనీశ్వర జయంతి రావడంతో ఈ వేడుకలకు మరింత ప్రాముఖ్యత ఏర్పడిందని భక్తులు తెలిపారు. పూజా కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులు శనీశ్వర స్వామివారి ఆశీస్సులు అందరికీ కలగాలని ప్రార్థించారు. ఆలయంలో భక్తుల రద్దీ నెలకొని ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది.

## కోదాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గడ్డం అంజి




**కోదాడ మే 16( తెలంగాణ వాణి జిల్లా బ్యూరో)**

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శనివారం కోదాడలోని భవాని నగర్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గడ్డం అంజి, ఉపాధ్యక్షుడిగా బాణాల అబ్రహం, ప్రధాన కార్యదర్శిగా బండారు నాగరాజు, కోశాధికారిగా షేక్ నూరుద్దీన్, సహాయ కార్యదర్శిగా షేక్ ఫకృద్దీన్, కార్యవర్గ సభ్యులుగా బత్తుల శ్రీను, కందిబండ హరీష్, నెమ్మాది రమేష్, వసంత్, నవీన్, వాంకుడోత్ రమేష్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులు బత్తిని కృష్ణమూర్తి, కుంభజడ వెంకటేశ్వర్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన గడ్డం అంజి ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమం మరియు ప్రాంతీయ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు. తనను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సంజీవన్ రావుపేట్‌లో క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం



**సంగారెడ్డి :నారాయణఖేడ్, మే 16 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సంజీవన్ రావుపేట్ గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను గ్రామ సర్పంచ్ పోశెట్టి జ్యోతి భూపాల్ , ఉప సర్పంచ్ భూమయ్య , ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు మరియు సంజీవన్ రావుపేట్ క్రికెట్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. క్రీడలు యువతలో ఐక్యత, క్రమశిక్షణ అలాగే ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని నాయకులు పేర్కొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

## వరి ధాన్యంకొనుగోలు కేంద్రాలను సందర్శించిన తహసిల్దార్



**నారాయణఖేడ్ ,మే 16 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నారాయణఖేడ్ మండలంలోని సంజీవన్ రావు పేట్ , కంజీపూర్ ప్రభుత్వం వద్ద కొనుగోలు కేంద్రాలను నారాయణఖేడ్ తాసిల్దార్ హసీనా బేగం సందర్శించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పారదర్శకంగా రైతుల నుంచి వడ్ల కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్ర యాజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిపిఓ ఫరీద్, జైపాల్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలను అవమానించిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి'



**సంగారెడ్డి:నారాయణఖేడ్, మే 16 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ఎస్సీ, ఎస్టీలను అవమానిస్తూ వాట్సాప్ గ్రూప్లో వివాదాస్పద స్టేటస్ పెట్టిన సిర్గాపూర్ మండలానికి చెందిన వ్యక్తిపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. శనివారం ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, భారీగా తరలివచ్చిన ప్రజలు పోలీస్ స్టేషన్ను ఆశ్రయించి నిందితుడిపై కంప్లైంట్ ఇచ్చారు. తమ సామాజిక వర్గాలను అవమానించిన సదరు వ్యక్తిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ధరల నియంత్రణలో కేంద్రం విఫలం

- పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి
- పెంచిన ధరలకు వ్యతిరేకంగా ప్రజాపోరాటాలను ఉధృతం చేస్తాం
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య

**కొత్తగూడెం మే 16 (తెలంగాణ వాణి)**

నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల సంక్షేమాన్ని విస్మరించి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య విమర్శించారు. దేశంలో పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ శనివారం కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ - ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా




కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల సామాన్యుడిపై మోయలేని భారం పడుతోందని, ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే అదుపు చేయాలని కోరారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నా దేశంలో మాత్రం చమురు సంస్థల కార్పొరేట్ దోపిడీ సాగుతోందని, దీనిని అరికట్టడానికి ఇంధన ఉత్పత్తులను వెంటనే జీఎస్టీ పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు. వంటగ్యాస్ ధరను తగ్గించి, గతంలో ఉన్న సబ్సిడీని పునరుద్ధరించాలన్నారు. పేదలను ఆదుకునేందుకు రేషన్ దుకాణాల ద్వారా అన్ని రకాల నిత్యావసరాలను సరఫరా చేయాలని, లేనిపక్షంలో పెంచిన ధరలకు వ్యతిరేకంగా ప్రజాపోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్, పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు మాచర్ల శ్రీనివాస్, ఎండి యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, గుమ్మడెల్లి దుర్గయ్య, ఖయూమ్, లక్ష్మీనారాయణ, ధన్రాజ్, ఇర్ఫాన్, జహీర్, షాహీన్, రసూల్ బడుగు భాస్కర్, ఆరేల్లి కృష్ణ, అజయ్, బాబు జానీ, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# రోజుకు 15 వేల మెట్రిక్ టన్నుల సేకరణే లక్ష్యం

- మిల్లుల వద్ద 12 గంటల్లోపు అన్ లోడింగ్ పూర్తి కావాలి
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశాలు జారీ

**సూర్యాపేట జిల్లా మే 16 (తెలంగాణ వాణి జిల్లా బ్యూరో )**

జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా, డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులతో ధాన్యం సేకరణపై వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రస్తుతం అనుకున్న స్థాయిలో ధాన్యం సేకరణ జరగడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రారంభంలో రోజుకు 5 వేల నుండి 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు తెలిపిన ఆయన.ఇకపై ఆ వేగాన్ని పెంచి రోజుకు 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని, ఇందుకోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు



సమయానికి లారీలు రావడం లేదని, వచ్చిన లారీలను కూడా సెంటర్ ఇంచార్జ్ లు కొన్ని నిర్దిష్ట మిల్లులకు మాత్రమే ఎక్కువగా పంపిస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనివల్ల మిల్లుల వద్ద లారీలు గంటల తరబడి నిలిచిపోతున్నా యన్నారు. మండల తహశీల్దార్లు ప్రత్యేక బాధ్యత తీసుకొని, మిల్లుల వద్ద ఎక్కువ లారీలు నిలిచిపోయిన చోట త్వరితగతిన అన్ లోడింగ్ ప్రక్రియ జరిగేలా చూడాలి. అదే విధంగా మిల్లుకు చేరుకున్న లారీలు 12 గంటల లోపు అన్ లోడింగ్ పూర్తి చేయాలని, ఒకవేళ 12 గంటల లోపు అన్ లోడింగ్ ప్రారంభం కాకపోతే, వెంటనే ఆ లారీలను ప్రత్యామ్నాయ అన్ లోడింగ్ పాయింట్లకు మళ్లించాలని సూచించారు. కొనుగోలు కేంద్రం నుండి లారీలో ధాన్యం లోడింగ్ పూర్తి చేసి, 3 గంటల లోపు మిల్లుకు తరలించాలన్నారు. ఏ మిల్లుకు ఎన్ని వాహనాలు వెళ్తున్నాయి, ఎంత అన్ లోడింగ్ జరిగింది అనే రిపోర్టుతో పాటు, కొనుగోలు కేంద్రాలకు ఎన్ని లారీలు వస్తున్నాయనే పూర్తి వివరాలను రోజువారీగా ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో హమాలీల కొరత ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు మూడు షిఫ్టులలో హమాలీలు పనిచేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే లేదా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు.

కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిఎస్ఓ మోహనబాబు, డిసిఓ ప్రవీణ్ కుమార్, డిఎం సివిల్ సప్లయస్ శ్రీధర్ రెడ్డి, డిఎంఓ నాగేశ్వర శర్మ, ఎఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు పక్రియ సజావుగా కొనసాగుతుంది

- ప్రతి మిల్లుకు నిర్దేశించిన లక్ష్యం ప్రకారం తప్పనిసరిగా ధాన్యం దిగుమతి చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ కె హైమావతి

**హుస్నాబాద్, మే 16తెలంగాణ వాణి రూరల్**

మిల్లులలో నిర్దేశించిన లక్ష్యం అనుగుణంగా ధాన్యాన్ని తప్పనిసరిగా దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి మిల్లర్ యజమానులను ఆదేశించారు. శనివారం హుస్నాబాద్ మండలంలోనీ పందిళ్ళ గ్రామంలోనీ షణ్ముఖ ఇండస్ట్రీస్, గౌరీ శంకర్ ఆగ్రో ఇండస్ట్రీస్, పవన సుత ఇండస్ట్రీస్ లలో ధాన్యం దిగుమతి ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని దిగుమతి చేసే ప్రతి మిల్లుకు నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ధాన్యం దిగుమతి



జరగాలని తెలిపారు.అకాల వర్షాలు పడితే ధాన్యం తడిసిపో తుందనే ఒకే ఒక కారణంగా ధాన్యాన్ని స్థానికంగా అందుబాటులో ఉన్న ట్రాక్టర్ లేదా ఇతర వాహనాలలో పంపించడం జరుగుతుంది కాబట్టి మిల్లర్ యజమానులు సహకరించాలని ఆదేశించారు, దిగుమతిలో జాప్యం కాకుండా ఎక్కువమంది హమాలీలను అందుబాటులో ఉంచి షిఫ్ట్ లా వారిగా పని చేయించాలని ఆదేశించారు. గ్రామాల్లో స్థానికంగా పని చేసే హమాలీలను సమకూర్చుకుని ఎక్కడ కొనుగోలు కేంద్రాల్లో అక్కడ హమాలీలు పనిచేస్తే మిల్లులో దిగుమతికి ఆలస్యం కాదని ఈ బాధ్యతను స్థానిక తహసీల్దార్ చూసుకోవాలని సూచించారు,ధాన్యం దిగుమతి కాగానే మిల్లర్ అక్నాలజ్మెంట్, ట్రక్ షిట్ జెనరేట్, ఓపిఎంఎస్ అప్లోడ్ పెండింగ్ ఉంచకుండా వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు. దిగుమతిలో జాప్యం కాకుండా రెవెన్యూ అధికారులను నియమించినట్లు వేగంగా దిగుమతి చెయ్యాలని అన్నారు,ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, ఏసిపి సదానందం, తహసిల్దార్ లక్ష్మా రెడ్డి, తదితరులు ఉన్నారు.

# కుల్లా జాగా...వేసేయ్ పాగా..!

- దర్జాగా మున్సిపాలిటీ స్థలాల కబ్జా..!!
- మున్సిపల్ స్థలాలపై అధికారులకు ఏది పట్టింపు...?

**జగిత్యాల: మే 16(తెలంగాణ వాణి ప్రతినిధి)**

రాజకీయ నాయకుల అండదండలు...అధికారుల ఏమరుపాటు వెరసి రాత్రికి రాత్రే షెడ్లు వేయడం జిల్లా కేంద్రమైన జగిత్యాలలో సర్వసాధారణమైంది.ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాల్సిన మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల మున్సిపల్ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండిపడుతోంది. జగిత్యాల పట్టణంలోని టౌన్ హాల్, మీ సేవా సెంటర్ ఎదుట కొందరు ఎలాంటి టెండర్ ప్రక్రియ నిర్వహించకుండానే షెడ్లు వేసుకునేల అనుమతి ఇస్తూ అద్దెలు వసూలు చేస్తున్నారు. కానీ వ్యాపారుల వద్ద పెద్ద మొత్తంలో అద్దె వసూలు చేస్తున్న మున్సిపాలిటీకి మాత్రం తక్కువగా జమ చేయడం మున్సిపల్ ఆదాయానికి గండి పడుతోందని విమర్శలు




వెల్లువెత్తుతున్నాయి. డిమాండ్ ఉన్న ఈ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంపై కన్నేసిన కొందరు అక్రమార్కులు అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుని వాటిని అద్దె ప్రాతిపదికన కేటాయించినట్లు అద్దె వసూలు చేస్తున్నారు. అయితే అద్దెలో ఎక్కువ సొమ్మును తమ సొంత జేబుల్లో జమ చేసుకుంటున్నారని తెరవెనుక బినామీలు, దళారులపై ఆరోపణలు వినవస్తున్నాయి. ఇందులో ప్రముఖంగా ఓ మున్సిపల్ ఉద్యోగి కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. తనకు అధికారుల అండదండలు ఉన్నట్లు ప్రచారం చేసుకుంటూ కావలసిన వారికి తక్కువ అద్దెలతో మున్సిపల్ స్థలాలను ఇప్పించుకుంటున్నాడని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే నిబంధనల మేరకు స్థల కేటాయింపునకు సదరు వ్యక్తి నిర్వహించే వ్యాపారంతో పాటు కొంత నగదును అడ్వాన్స్ గా వ్యాపారి మున్సిపాలిటీ డిపాజిట్ చేయాలి... ఇవేమీ లేకుండా మున్సిపల్ ఆస్తులను అద్దెకివ్వడం ఇపుడు ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. మున్సిపాలిటీ స్థలాల రక్షణ చర్యలు తీసుకుంటూ నిబంధనల మేరకు టెండర్ల ద్వారా ఆ స్థలాలను వ్యాపారులకు కేటాయిస్తూ ఆ ప్రాంతంలో ఉన్న డిమాండ్ మేరకు అడ్వాన్సు, అద్దెలు వసూలు చేయాలని కాలనీ వాసులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

# కళలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా
- సోఫీనగర్ గురుకులంలో ఘనంగా విద్యా వారోత్సవాలు
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు

**నిర్మల్, మే:16(తెలంగాణ వాణి ప్రతినిధి)**

సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. శనివారం నిర్మల్ అర్బన్ మండలం సోఫీనగర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో “ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కళలు, హస్తకళలు, సాంస్కృతిక ప్రదర్శనలను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులను అభినందించారు.




అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. ప్రస్తుత కాలంలో విద్యతో పాటు కళలు, సాంస్కృతిక రంగాల్లో కూడా విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ కొత్త విషయాలు నేర్చుకోవడంపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు.

కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ రాజు, ఎంఈఓ పద్మ, పాఠశాల ప్రిన్సిపల్ డానియల్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పుస్తక ప్రదర్శన




**హనుమకొండ, మే 16 (తెలంగాణ వాణి)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల సందర్భంగా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, సుబేదారిలో ఎన్ఎస్ఎస్ యూనిట్, కళాశాల గ్రంథాలయం సంయుక్త ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎస్. ఎం. రెహ్మాన్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎస్. శ్రీదేవి కలిసి కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థుల దైనందిన జీవితంలో పుస్తకాల అవసరం ఎంతో ముఖ్యమని తెలిపారు. కళాశాల గ్రంథపాలకులు కె. నరసయ్య కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు ఆనందం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు. అలాగే పుస్తకాల ప్రాముఖ్యత మరియు గ్రంథాలయ వినియోగంపై అవగాహన కల్పించారు. ఇతర గ్రంథాలయ సిబ్బంది సభ్యులు కూడా విద్యార్థులతో కలిసి చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాకతీయ యూనివర్సిటీ కె - హబ్ కార్యకలాపాలకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ మద్దతు

**జూలై తెలంగాణ రాష్ట్ర స్థాయి హ్యాకథాన్ ప్రారంభానికి మంత్రి శ్రీధర్ బాబు**



**హనుమకొండ, కాకతీయ యూనివర్సిటీ (తెలంగాణ వాణి)**

కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రూసా 2.0 నోడల్ అధికారి ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డితో కలిసి శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన కె - హబ్, హైదరాబాద్‌లోని టి - హబ్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం (ఏం ఓ యు) గురించి వైస్-చాన్సలర్ మంత్రికి వివరించారు. అలాగే జూలై 2026లో కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి హ్యాకథాన్‌కు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సమర్పించారు. హ్యాకథాన్ కార్యక్రమాన్ని స్వయంగా ప్రారంభించేందుకు మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. తెలంగాణ యువతలో ఆవిష్కరణ, ఇంక్యూబేషన్, స్టార్టప్ సంస్కృతి, పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి కాకతీయ విశ్వవిద్యాలయం చేపడుతున్న కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వ తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ తర్వాత రెండో స్థాయి నగరాలలో స్టార్టప్ కార్యకలాపాలకు వరంగల్ కేంద్రంగా ఎదగాలని, కాకతీయ విశ్వవిద్యాలయం కే - హబ్ తెలంగాణలో ఆవిష్కరణలకు ప్రముఖ కేంద్రంగా రూపుదిద్దుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.
భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి

## కరెంట్ షాక్‌తో మృతి చెందిన బర్రెలకు నష్టపరిహారం

**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు**



**వనపర్తి , మే 16, (తెలంగాణ వాణి ప్రతినిధి ):**

వనపర్తి జిల్లా గోపాల్‌పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన బర్రెల యజమానులకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందజేశారు. అక్టోబర్ 24న పూసల చెరువు సమీపంలో జరిగిన ఈ ఘటనలో మొత్తం 8 బర్రెలు మృతి చెందాయి. దీంతో తీవ్రంగా నష్టపోయిన రైతులు తమకు ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిని కోరారు. రైతుల పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న చిన్నారెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి బాధిత రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టారు. దీనిపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు ఒక్కో బర్రెకు రూ.40 వేల చొప్పున నష్ట పరిహారం మంజూరు చేశారు. ఈ సందర్భంగా మద్దులకొల్ల మల్లయ్య భార్య గీతకు రూ.2,40,000 చెక్కును, భాస్కర్ రెడ్డికి రూ.80,000 చెక్కును డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు, విద్యుత్ శాఖ తరఫున జిల్లెల తిరుపతి రెడ్డి , గ్రామ సర్పంచ్ కావలి జ్యోతి గోపాల్ కలిసి శనివారం రోజు అందజేశారు. ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించినందుకు బాధిత రైతులు గీత, భాస్కర్ రెడ్డి లు రాష్ట్ర ప్రభుత్వం మరియు చిన్నారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకా రెడ్డి, రంగారెడ్డి, కురుమయ్య, కురువమ్మ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

- నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోరాదు: రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి
- బీఎల్‌వోలకు సమగ్ర శిక్షణ ఇవ్వాలి
- ఓటరు ప్రోజెనీ మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలి

**నిర్మల్, మే:16(తెలంగాణ వాణి ప్రతినిధి)**

స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ అమలు విధానంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో చేపట్టబోయే ఎస్ఐఆర్ ప్రక్రియలో నిజమైన ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా




ప్రతి దశను పారదర్శకంగా నిర్వహించాలన్నారు.
రాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుంచి 24 వరకు సన్నాహక చర్యలు, శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), ఎన్నికల సిబ్బందికి పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఎస్ఐఆర్ నిబంధనలు, విధివిధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్, ఫారాల నిర్వహణ తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ఓటరు ప్రోజెనీ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశించారు. మ్యాపింగ్‌లో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా క్షేత్రస్థాయిలో జాగ్రత్తగా పరిశీలనలు చేపట్టాలని పేర్కొన్నారు.
కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ అమలుకు అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. అధికారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఎన్నికల ప్రక్రియపై పూర్తి స్పష్టత కల్పిస్తామని తెలిపారు. ఓటరు ప్రోజెనీ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మొత్తం ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలనలు నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంధన ధరల పెంపుపై కాంగ్రెస్ ఆగ్రహం

- మాయమాటలు చెప్పడంలో ప్రధాని మోడీ దిట్టా
- కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం దాసోహం
- డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్

**కొత్తగూడెం మే 16 (తెలంగాణ వాణి)**

కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ఆయిల్ కంపెనీలు అన్నిటిని ప్రైవేటు పరం చేయడం వల్ల ఆయిల్ కంపెనీలు ఇష్టం వచ్చినట్టుగా ధరలు పెంచుతుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్టుగా వ్యవహరిస్తుందని డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ మండిపడ్డారు. కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఉందా లేదా అన్నట్టుగా అనిపిస్తుందన్నారు. ప్రభుత్వానికి ఇందన కంపెనీల మీద నియంత్రణ లేదని, ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంబడి ధరలుపెంచి ప్రజలకు అధిక భారాన్ని మోపుతున్న నరేంద్ర మోడీ



ప్రజాగ్రాహానికి గురి కాక తప్పదన్నారు. కేంద్రంలో ఉంది ప్రజల ప్రభుత్వం కాదని ఇది కార్పొరేట్ బడా పెట్టుబడిదారుల ప్రభుత్వమని ఆరోపించారు. సమస్యలకు పరిష్కారం చూపడం చేతకాక సందర్భానుసారంగా ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారాన్ని నిలబెట్టుకోవడంతో పాటు ప్రజలం మోసగించే విద్యలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పి.హెచ్.డి చేసారని ఎద్దేవా చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచి ప్రజల మీద పారం మోపడం సరైనది కాదని, పేద, మధ్యతరగతి ప్రజలపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.

**మాట తప్పిన బిజెపి**

బెంగాల్, తమిళనాడులో ఎన్నికల చివరి దశకు ముందు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగవని చెప్పి.. ఇప్పుడు పెంచడం ద్వారా ఓటర్లను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గిన సమయంలో కేంద్రం ప్రజలకు అనుకూలంగా ధరలు తగ్గించే విధంగా స్పందించని కేంద్ర ప్రభుత్వం "ఇప్పుడు రూ.3 పెంచి, ఇంకా మరింత ధరలు పెరిగే సంకేతాలు ఇస్తు, నిత్యావసర వస్తువుల ధరలపై అదనపు భారం మోపి పేదల, సామాన్య ప్రజల నడ్డి విరచడమే బీజేపీ విధానమని విమర్శించారు. 12 ఏండ్లలో అంతర్జాతీయంగా చమురు ధరలు అత్యల్ప స్థాయికి చేరినా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ప్రయోజనం కల్పించలేదని చెప్పారు. నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దేశ ప్రజలపై ప్రేమే ఉంటే ఆ భారాన్ని ప్రభుత్వం భరించాలి తప్ప ప్రజల మీద మోపకూడదని మండిపడ్డారు. పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించక పోతే రాబోయే రోజుల్లో ప్రజలు రోడ్డెక్కి చేసే పోరాటాలకు మోడీ ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ స్పోక్ పర్సన్, రైల్వే బోర్డు మెంబెర్ వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ కాంగ్రెస్ పార్టీ మాజీఅధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి తక్షణ చర్యలు చేపట్టాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిజామాబాద్, మే 16 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**

బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బీఎల్ఏ ల నియామకం జాబితాను నిర్ణీత ఫార్మాట్ ప్రకారం అందించాల్సిందిగా రాజకీయ పార్టీలను మరోమారు లిఖితపూర్వకంగా లేఖల ద్వారా కోరాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ అమలు తీరుపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి సీ.ఈ.ఓ దృష్టికి తెచ్చారు. గడిచిన వారం రోజుల నుండి ప్రత్యేక చొరవ చూపుతున్న ఫలితంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో కూడా మ్యాపింగ్ ప్రక్రియలో ఆశించిన పురోగతి వచ్చిందని, గడువు లోపు మ్యాపింగ్ ను పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. ఎస్.ఐ.ఆర్ అమలు కోసం ఎన్నికల సంఘం షెడ్యూల్ ను వెలువరించిన నేపథ్యంలో రాజకీయ పార్టీలు తప్పనిసరిగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించి నిర్ణీత ఫార్మాట్ లో వారి వివరాలు సమర్పించేలా చూడాలన్నారు. ఈ ప్రక్రియ ఇప్పటికే పూర్తి కావాల్సి ఉండగా, తీవ్ర జాప్యం జరుగుతోందని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఎస్.ఐ.ఆర్ షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలోనైనా బీ.ఎల్.ఓల సత్వర నియామకం ఆవశ్యకత గురించి నొక్కి







చెప్పాలని, ప్రతీ వారం ఈ.ఆర్.ఓల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఎస్.ఐ.ఆర్ అమలు తీరు గురించి వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ ల పరిధిలో బీ.ఎల్.ఓలు ప్రతి ఇంటిని సందర్శించి ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పక్కాగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వారికి సహకారం అందించేందుకు వీలుగా వాలంటీర్లను సమకూర్చాలని ఈ.ఆర్.ఓలను ఆదేశించారు. చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్ళిన, రెండు చోట్ల పేర్లు కలిగిన ఓటర్లను మ్యాపింగ్ సందర్భంగా ఖచ్చితంగా గుర్తించేలా చూడాలన్నారు. తప్పులు లేకుండా ఎన్యుమరేషన్ ఫారం ఎలా నింపాలి అనే దానిపై బీ.ఎల్.ఓలకు శిక్షణ అందించాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారంల పంపిణీ జూన్ 15వ తేదీ లోపు పూర్తి అయ్యేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పోలింగ్ బూత్ ల పరిధిలో ప్రముఖుల ఓటరు మ్యాపింగ్ పూర్తయ్యిందా లేదా అన్నది ఈ.ఆర్.ఓలు స్వయంగా పరిశీలన జరపాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అమలు తీరు, ప్రగతి గురించి రోజువారీగా ఆన్లైన్ లో వివరాలు పొందుపర్చాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సాంకేతిక సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. ఆయా నియోజకవర్గాలలో పోలింగ్ కేంద్రాల వారీగా బీ.ఎల్.ఓల పేరు, ఫోన్ నెంబర్లతో కూడిన వివరాలను ఓటర్లకు తెలిసేలా విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలన్నారు. ముఖ్య కూడళ్ళలో బీ.ఎల్.ఓల వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. గుర్తింపు కార్డులు లేని బూత్ లెవల్ అధికారులకు క్యూ.ఆర్ కోడ్ తో కూడిన ఐ.డీ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాగా, 6, 7, 8 ఫారాల పెండింగ్ క్లెయిమ్ లను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని, ఎస్.ఐ.ఆర్ అమలు కావడానికి ముందే జూన్ 5వ తేదీ లోపు అన్ని క్లెయిమ్ లు పరిష్కారం కావాలని గడువు విధించారు. మ్యాపింగ్ లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీ.ఆర్.ఓ గీత, నిజామాబాద్ ఆర్.డీ.ఓ రాజేంద్రకుమార్, బాన్సువాడ ఆర్.డీ.ఓ రవీందర్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, సీ.పీ.ఓ రతన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులలో సృజనాత్మకతను ఆవిష్కరిస్తున్న బాల భవన్

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిజామాబాద్, మే 16 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**

చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ, వారిలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు బాల భవన్ ఆధ్వర్యంలో వేసవిలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తున్నాయని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ప్రశంసించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని బాల భవన్ లో శనివారం "కళా వైభవం - కలర్స్ ఆఫ్ చైల్డ్ హుడ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర మేయర్ ఉమారాణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. బాల భవన్ లో శిక్షణ పొందుతున్న బాలబాలికలు తమ సృజనను చాటుతూ అందంగా ఆకట్టుకునే రీతిలో తయారు చేసిన కళాకృతులు, ఎంతో హృద్యంగా గీసిన కళాకృతులను ఆసక్తితో తిలకించారు. చక్కటి పెయింటింగ్స్ గీసిన 7వ తరగతి విద్యార్థి సాయి రుధీర్ కళా నైపుణ్యాన్ని కలెక్టర్ మెచ్చుకుంటూ, చిన్నారికి బహుమతిని అందించి ప్రోత్సహించారు. పేరిణి, కోలాటం నృత్యాలతో అలరింపజేసిన చిన్నారులను, వెంట్రిలాక్విజంతో ఆకట్టుకున్న జాదూ యుగంధర్ రంగనాథ్ ను సైతం కలెక్టర్ ప్రశంసించారు.



ప్రస్తుత వేసవి శిక్షణ తరగతులలో బాల భవన్ లో 720 మంది చిన్నారులకు ప్రవేశాలు కల్పించగా, వారికి శాస్త్రీయ సంగీతం, నృత్యం, మిమిక్రీ, కర్రసాము, డ్రాయింగ్, యోగా, మ్యాజిక్ తదితర 30 అంశాలలో అందిస్తున్న అందిస్తున్న శిక్షణ కార్యక్రమాల గురించి నిర్వాహకులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సభా వేదిక దిగి కలెక్టర్ చిన్నారుల మధ్యకు వెళ్లి వారికి ఆయా అంశాలపై ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు. చిన్నారులు అందరికీ చాక్లెట్లు పంచుతూ, ప్రతిభ చాటిన బాలబాలికలకు బహుమతులు అందించారు. బాలభవన్ ద్వారా చక్కటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులను అభినందించారు. చిన్నారులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు తమ పిల్లలను బాల భవన్ లో చేర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ ద్వారా పిల్లల్లోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని, వారికి ఇష్టమైన అంశాలలో తర్ఫీదు ఇవ్వడం వల్ల నైపుణ్యాలు మరింతగా మెరుగవుతాయని అన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, ఆహ్లాదకర వాతావరణంలో చిన్నారులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని చిన్నారులకు ఉద్బోధించారు. నగర మేయర్ ఉమారాణి మాట్లాడుతూ, నేటి చదువులు ఎంతో ఒత్తిడితో కూడుకుని ఉంటున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాల భవన్ ద్వారా అందిస్తున్న వేసవి శిక్షణ కార్యక్రమాలు చిన్నారులకు ఎంతో ఆహ్లాదాన్ని అందిస్తూ, వారిలో సృజనాత్మకతను, నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. ఈ తరహా అవకాశాలను పిల్లలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి పి. అశోక్, బాల భవన్ సూపరింటెండెంట్ ఉమాబాల, మాజీ పర్యవేక్షకుడు ప్రభాకర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సాత్విక్ ను అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...



**నిజామాబాద్ మే 16: (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఒలంపియాడ్ సైన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సాత్విక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి పాఠశాల విద్యతో పాటు ఇతర సబ్జెక్టుల విజ్ఞానాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే క్రీడల్లోనూ తర్ఫీదు పొందాలని సూచించారు. వేసవి సెలవులను వృధా చేయకుండా ప్రతి విద్యార్థి ఏదో ఒక రంగంలో శిక్షణ పొందాలన్నారు. పేద విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. తమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థి సాత్విక్ ఉత్తమ ప్రతిభను కనబరచడం సంతోషంగా ఉందన్నారు.

## విజేతలకు బహుమతులను ప్రధానం

**ప్రిన్సిపల్ డాక్టర్ బి. ఈశ్వరయ్య**





**వనపర్తి , మే 16, (తెలంగాణ వాణి ప్రతినిధి ):**
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వనపర్తి ఆవరణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యావారం కార్యక్రమంలో ఆరవ రోజు ఎన్ఎస్ఎస్ఎల్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులకు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, క్విజ్, డిబేట్ ప్రోగ్రాం నిర్వహించి శనివారం విజేతలకు బహుమతులను అందరం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విజేతలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. ఈశ్వరయ్య శాలువాలతో సత్కరించడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలకు కళాశాల వైస్ ప్రిన్సిపల్ అధ్యక్షత వహించి. ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. అలాగే పెద్దగూడెం సర్పంచ్  పుష్పలత శివ కుమార్  పాల్గొని విద్యార్థినులకు టీషర్ట్స్ అందజేయడం జరిగింది. ఇందులో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పోతురాజు శ్రీనివాస్, డాక్టర్ జి సుష్మ, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కే దామోదర్ రెడ్డి, డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ జగదీశ్వరయ్య, డాక్టర్ ఎల్ పుష్ప, మన్యం , స్వామి, స్రవంతి మంజుల, యువ రూప లక్ష్మి, విజయలక్ష్మి, తదితరు లెక్చరర్స్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. సంస్కృతిక కార్యక్రమాలలో  మునీశ్వరి, మేఘన, తులసి  విజయ్తులుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ బృందం కూడా పాల్గొనడం జరిగింది.

## పుట్ట మధు జన్మదినం సందర్బంగా రక్తదానం ..



**మహాదేవపూర్ మే 16 తెలంగాణ వాణి**
మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ జన్మదినన్ని పురస్కరించుకొని రుద్రారం గ్రామంలో రక్తదాన శిబిరన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కాళేశ్వరం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ శ్రేణులు ఆరుట్ల పవన్ , అడప సంతోష్ పటేల్, చకినారపు శశి కుమార్, కాటారపు శ్యామ్, బడికల మహేందర్ రక్తదానం చేసారు. ఈ సందర్భంగా రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో పుట్ట మధుకర్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తానని అయన అన్నారు. మంథని నియోజకవర్గ ప్రజానీకం అంత నా కుటుంబం తో సమానం ఎవరికీ ఏ ఆపద వచ్చిన మీ కోసం మంథనిలో రాజా గృహం ఉందని మర్చిపోవద్దు అన్నారు. నా జన్మదిన వేడుకులకి నియోజకవర్గ అభిమానులు అందరూ రావటం నాకు ఆనందంగా ఉంది అన్నారు.

## గూడ శ్రీకాంత్ రెడ్డి రెండవసారి ఏకగ్రీవం.



**ఇబ్రహీంపట్నం మే 16 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవ సారి నియమితులైన గూడ శ్రీకాంత్ రెడ్డిని మండల నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగం గంగాధర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు క్యాతం తిరుపతి రెడ్డి,మాజీ ఎంపిటిసి తిమ్మని రాములు,ఎల్సె రాజు,కుంబాల ప్రశాంత్,వాల్గోట్ నరేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణపై కొరడా

- కలెక్టర్ ఆదేశాలతో కదిలిన రెవెన్యూ యంత్రాంగం
- హర్షిస్తున్న ప్రజలు





**ధర్మారం: మే16 (తెలంగాణ వాణి ప్రతినిది)**
అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేకుండా అక్రమంగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని దర్జాగా సాగు చేస్తున్న అక్రమార్కులపై రెవెన్యూ యంత్రాంగం పెద్ద కొద్ది రోజులుగా కొరడా ఝులిపిస్తున్నది. ఈ క్రమంలో శనివారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ కోయా శ్రీహర్ష ఆదేశాల మేరకు ఇప్పటికే మండలంలోని ఓ గ్రామంలో ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డులు పాతిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ యంత్రాంగం శనివారం హుటాహుటిన మండలంలోని నర్సింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 273 లో ప్రభుత్వ భూమి మొత్తం రక్బ 130 ఎకరాలు కాగా ఇందులో నుండి దాదాపు 59 ఎకరాలు అక్రమదారులకాస్తు లో ఉన్నట్లు అధికారులు తేల్చారు. దాదాపు 48 ఎకరాల ప్రభుత్వ భూమిని 23 మంది రైతులు ఎలాంటి అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేకుండా రెవెన్యూ రికార్డులలో నమోదు చేయించుకొని మోకాపై సాగు చేస్తున్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. దీంతో భూ ఆక్రమణ చట్టం-1905 ప్రకారం సదరు భూ ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి విచారణ చేశారు. రెవెన్యూ రికార్డు పరిశీలించగా వారు పొందిన పట్టాదారు హక్కులు చెల్లవని అధికారులు నిర్ధారించారు. దీంతో శనివారం స్థానిక తహశీల్దార్ దురిశెట్టి



శ్రీనివాస్ అద్వర్యంలో రెవెన్యూ సిబ్బంది పోలీసు యంత్రాంగం తో కలిసి నర్సింగాపూర్ లోని ఆక్రమిత భూములను మోకాపైకి వెళ్లి పరిశీలించారు. అక్రమంగా సాగు చేస్తున్న 48 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూమిని ఎక్స్ కవేటర్ తో చదువును చేయించి ఇది ప్రభుత్వ భూమి ఆక్రమణదారులు చట్టరీత్యా శిక్షార్హులు  అని సూచించే బోర్డులు ఏర్పాటు చేయించి పాతినట్లు తహశీల్దార్ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇతర గ్రామాలలో కూడా ప్రభుత్వ భూములను అసైన్మెంట్ ఆమోదం లేకుండా పట్టా పొందిన భూములను స్వాధీనం చేసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటున్నా అధికారులపై మండల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం, మక్కల కొనుగోళ్లు వేగవంతంగా నిర్వహించాలి

- కొనుగోలు కేంద్రాల్లో పెండింగ్ నిల్వలు లేకుండా చూడాలి
- వాహనాల కొరత సమస్య లేకుండా అదనపు ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి: మే, 16(తెలంగాణ వాణి ప్రతినిధి )**
జిల్లాలో ధాన్యం, మక్కల కొనుగోళ్లు, లిఫ్టింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు ఇబ్బందులు కలగకుండా  తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలపల్లి మండలంలోని వడ్కాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, జూలపల్లి మండల కేంద్రంలోని మక్కల (మొక్కజొన్న) కొనుగోలు కేంద్రాలను, అలాగే ధర్మారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న వరి ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు పరిస్థితులను, నిల్వలను తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్  మాట్లాడుతూ,కొనుగోలు కేంద్రాల వద్ద మక్కల లోడింగ్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని సూచించారు. రవాణా పరంగా వాహనాల కొరత సమస్య తలెత్తకుండా చూడాలని, లారీల లభ్యత తక్కువగా ఉన్నచో ప్రత్యామ్నాయంగా స్థానికంగా అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను ఉపయోగించుకొని మక్కల రవాణా వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ధర్మారం మార్కెట్ యార్డును పరిశీలించిన కలెక్టర్.. కేంద్రాలకు వచ్చే ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించి, నిబంధనల ప్రకారం కొనుగోళ్లు సజావుగా సాగేలా చూడాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు, రవాణా ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మ పోచాలు, జూలపల్లి తహశీల్దార్ దత్తు ప్రసాద్, వివిధ శాఖల అధికారులు తదితరులు, జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ హసీనా



**సంగారెడ్డి: నారాయణఖేడ్ మే16 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నారాయణఖేడ్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను (పిసిసి సెంటర్లు), రైస్ మిల్లును తహసిల్దార్ హసీనా శనివారం పరిశీలించారు. సంజీవనరావుపేట్ గ్రామంలోని రైస్ మిల్లుతో పాటు అక్కడి పిసిసి కేంద్రాన్ని, అలాగే కంజిపూర్ గ్రామంలోని పిసిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు.
ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ధాన్యం సేకరణ ప్రక్రియ, తూకాలు మరియు గిరిజన సహకార సంస్థ (జిపిఓ) ద్వారా జరుగుతున్న రవాణా ఏర్పాట్లను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు.

**రైతులకు ఇబ్బందులు కలగనివ్వద్దు**
ఈ సందర్భంగా తహసిల్దార్ హసీనా మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటించి, తూకాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరపాలన్నారు. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వానికి సహకరిస్తూ, ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో తహసిల్దార్తో పాటు ఎండీ ఫర్ జీపీఓ, అలాగే రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,నిబద్ధతతో ప్రజల మన్ననలు పొందేలా పని చేయాలి

**ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ నిత్య జీవనంలో వ్యాయామం, వాకింగ్ భాగం చేసుకోవాలి**



**రాజన్న సిరిసిల్ల,మే 16 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా ఆర్మ్ రిజర్వ్, సివిల్ పోలీస్, హోమ్ గార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు. సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్‌లను అదనపు ఎస్పీ చంద్రయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. పోలీస్ అధికారులు,సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలమని సూచించారు. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం లేదా వాకింగ్ చేయాలని,బయట ఆహారం తగ్గించి రెగ్యులర్ హెల్త్ చెకప్ చేయించుకోవాలని తెలిపారు. వీక్లీ పరేడ్ ద్వారా సిబ్బందిలో క్రమశిక్షణ,ఐక్యత పెంపొందడంతో పాటు ఫిజికల్ ఫిట్నెస్ మెరుగుపడుతుందన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందేలా పని చేసి పోలీస్ శాఖకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే ఎప్పుడైనా తనను కలిసి తెలియజేయవచ్చని అన్నారు. ఈ పరేడ్‌లో డిఎస్పీ నాగేంద్రచారి,సి.ఐ శ్రీనివాస్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఆర్.ఎస్.ఐ లు రాజు, శ్రవణ్ యాదవ్, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల,మే 16 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
ధాన్యం సేకరణ ప్రక్రియలో నిమగ్నమైన అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండి, క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి ఆర్డీఓలు, పౌర సరఫరాలు, వ్యవసాయం, సహకారం, గ్రామీణాభివృద్ధి, రవాణా, మెప్మా, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, కార్మిక శాఖల అధికారులు, మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఏపీఎంలు, ప్యాక్స్ సెక్రటరీలతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్ల వేగం, రవాణా, హమాలీల సంఖ్య పెంపు, అన్‌లోడింగ్, రైతుల ఇబ్బందుల నివారణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి,ఆ బస్తాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా మిల్లులు, గోదాములకు తరలించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని, ఒకవేళ వాహనాలను సమకూర్చడంలో విఫలమైతే సంబంధిత కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా అధికారులను ఆదేశించారు. కేంద్రాల్లో డిమాండ్‌కు అనుగుణంగా ఎప్పటికప్పుడు లారీలను ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియలు సజావుగా సాగడానికి హమాలీల కొరత లేకుండా చూడాలని  ఆదేశించారు. అవసరమైన చోట హమాలీల సంఖ్యను పెంచాలని, వారికి కేంద్రాల వద్ద అన్ని రకాల కనీస సౌకర్యాలు కల్పించి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతుల నుండి సేకరించిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీ చేయడంలో ఎలాంటి ఆలస్యం చేయవద్దని హెచ్చరించారు. ఏపీఎంలు ఈ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించి, తమ పరిధిలోని కేంద్రాల నిర్వాహకులు ఎంట్రీలను వేగవంతం చేసేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.?కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద తలెత్తే ఇబ్బందులను అధిగమించడానికి రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని  కోరారు. క్షేత్ర స్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయడానికి అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా పనిచేయాలని, సెలవు రోజుల్లో సైతం క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అధికారులు, తహసీల్దార్లు, మండల ప్రత్యేకాధికారులు నిరంతరం కేంద్రాలను తనిఖీ చేస్తూ, క్షేత్ర స్థాయి పర్యటనల ద్వారానే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు.

## బాలకేంద్రంలో ఘనంగా 'కళలు, హస్తకళల సాంస్కృతిక దినోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్, మే : 16 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
చదువుతో పాటు విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన- ప్రగతిప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని బాలకేంద్రంలో కళలు, హస్తకళలు, సాంస్కృతిక కార్యక్రమాల దినోత్సవాన్నిఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, విలక్షణమైన కళా నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ విద్యా వారోత్సవాలు ఒక అద్భుతమైన వేదిక అని కొనియాడారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, లలిత కళలు, హస్తకళలు, సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. అలాగే జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. చదువుతో పాటు విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన పెంచుకోవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలను, వారు స్వయంగా తయారు చేసిన పలు ఆర్ట్ ఒ క్రాఫ్ట్ వస్తువులను కలెక్టర్ ఎంతో ఆసక్తిగా తిలకించారు. తదుపరి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసపత్రాలను కలెక్టర్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఏఎంఓలు లక్ష్మణ్, అజయ్, మాస్టర్ మెట్టు రవి, దత్తు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ పురోగతి, డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపుపై కలెక్టర్ సమీక్ష

**నిజామాబాద్, మే 16 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**



ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల పురోగతి, రెండు పడక గదుల కేటాయింపుపై కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో శనివారం సమీక్ష జరిపారు. ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేసిన ఇళ్ళను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. మొదటి విడతలో ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ముందుకురాని వారి మంజూరీలను రద్దు చేసిన చోట, వారి స్థానంలో అర్హులైన కొత్త వారిని వెంటనే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ వారం రోజుల్లోపు పూర్తి చేయాలని గడువు విధించారు. ఇందిరమ్మ కమిటీలను సంప్రదించి ఆసక్తి కలిగిన అర్హులను గుర్తించాలన్నారు. ఇప్పటికే ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఫోటో, పూర్తి వివరాలతో జియో ట్యాగింగ్ సహా సత్వరమే సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేందుకు లాటరీ విధానం ద్వారా లబ్ధిదారులను ఖరారు చేయాలని, వీడియోగ్రఫీ మధ్యన జిల్లా అధికారుల సమక్షంలో పారదర్శకంగా ఈ ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. అన్ని చోట్ల ఈ నెలాఖరు లోపు డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీ.ఆర్.ఓ గీత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, హౌసింగ్ పీ.డీ గంగాధర్, ఎ.ఈ నివర్తి తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ - కొత్తపల్లి ఫోర్ లేన్ రోడ్డు పనులను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట,మే 16 (తెలంగాణ వాణి ప్రతినిది)**



హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు రూ. 77.20 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న నాలుగు వరుసల (ఫోర్ లేన్) రోడ్డు నిర్మాణ పనులను సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు వెంబడి చెట్ల నరికివేత, పొదల తొలగింపు ప్రక్రియ దాదాపు పూర్తయిందని, విద్యుత్ స్తంభాల బదిలీ (షిఫ్టింగ్) పనులు సైతం వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మున్సిపల్ కమిషనర్, కాంట్రాక్టర్ సంయుక్తంగా పర్యవేక్షణ చేసి, మున్సిపల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న చెట్ల తొలగింపును, మార్కింగ్ చేసిన నివాసాల తొలగింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.రోడ్డు నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్దేశిత కాలవ్యవధిలోపు పనులన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్ లక్ష్మారెడ్డి, విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ మరియు ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

## ధాన్యం తరలింపుకు లారీల సమస్య



**నాగిరెడ్డిపేట మండలం మే 16:(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని తూకం చేసి నాలుగు రోజులైనప్పటికీ ధాన్యం తరలించడానికి లారీలు రాకపోవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పరిమితం అవుతుందని ఎన్ హెచ్ 765డి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు . ధాన్యాలు తరలించడానికి లారీల డ్రైవర్లకు బస్తాకు రూ 2/- అదనంగా చెల్లించాల్సి వస్తుందని ధర్నాకు దిగారు . తక్షణమే లారీల సమస్య పరిష్కరించి ధాన్యం తరలింపు వేగవంతం చేయాలని కోరారు .

## ప్రభుత్వం మిల్లర్ల సమస్యను పరిష్కరించి రైతుల ధాన్యం కొనుగోలు వేగవంతము చేయాలి

**చౌటుప్పల్, మే 16(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
వరి ధాన్యం కొనుగోలు తూకంలో జరిగే దోపిడిని అరికట్టాలి రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దోడ యాదిరెడ్డి డిమాండ్ చేశారు.
చౌటుప్పల్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డు లో ధాన్యం కొనుగోలు చేస్తూ తూకంలో జరిగే దోపిడిని అరికట్టాలి శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైతులు అష్ట కష్టాలు పడి పండించినటువంటి పంటలు మార్కెట్ తీసుకువెళ్తే రైతులను తూకం వేసేటప్పుడు మోసం చేస్తున్నారని రైతులు ధర్నా నిర్వహించారు. ధాన్యం వే బ్రిడ్జి కాంటాలను పట్టుకొని ఒక లారీ లో మూడు క్వింటాల 70 కేజీలు ధాన్యము తూకంలో తేడా వచ్చిందని నిలదీయడం జరిగింది



రైతులు మార్కెట్ యార్డులలో నిరసన కార్యక్రమం చేస్తున్న సందర్భంలో చౌటుప్పల్ తహసీల్దార్ వీరబాయి,ఆర్ఐ ప్రభుత్వ అధికారులు వచ్చి అట్టి వే బ్రిడ్జిని పరిశీలించి ఆ బిల్లు లను వే సరి చేయడం జరిగినది. ఏ సమయంలో వర్షాలు వస్తాయో అర్థం కావడం తెలియక రైతులు చాలా ఇబ్బందులుగా పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు మిల్లర్ల పై చర్య తీసుకుని రైతుల ధాన్యాన్ని వేగవంతము చేయగలరని అధికారులను కోరుచున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు దోనూరి నర్సిరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చీరిక అలివేలు, సింగిల్ విండో డైరెక్టర్ బోరం నర్సిరెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ చీరిక సంజీవరెడ్డి,రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పొట్ట శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు జక్కిడి గోపాల్ రెడ్డి,ఆకుల ధర్మయ్య,బత్తుల దాసు, బోయ యాదయ్య,బొక్క యాదిరెడ్డి, నరసింహ, శంకరయ్య, లక్ష్మమ్మ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రౌడీయిజాన్ని కనుమరుగు చేస్తాం

- రౌడీ షీటర్లు సస్పెక్ట్ షీటర్లతో ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు సమావేశం.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .

**ఆదిలాబాద్, మే : 16 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు ప్రవర్తన మార్చుకోకపోతే అన్ని రకాలుగా అణచివేస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. స్థానిక ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా లోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని వారికి సూచనలు చేయడం జరిగింది. రౌడీయిజం, గుండాయిజం ప్రజలను మోసం చేయడం, బెదిరించడం లాంటివి చేస్తే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సత్ప్రవర్తన కలిగిన వారికి రౌడీషీట్లు తొలగించి సరైన న్యాయం చేస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం, రౌడీయిజం చేయడం లాంటివి మానుకోవాలని సూచించారు. రౌడీ షీటర్ల పై ఉన్న కేసుల వివరాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ, నమోదైన కేసులను న్యాయస్థానాల నందు శిక్షలు పడేవిధంగా కృషి



చేస్తూ బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ప్రశాంత వాతావరణ కల్పించడానికి తన వంతు పూర్తిస్థాయిలో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు ఉన్నా, మళ్ళీ తిరిగి గంజాయి దందా మట్కా దందా, రౌడీ ఇజం, హత్యలు, హత్యాయత్నాలు, నేరాలు, ప్రజలను బెదిరించడం, కోట్లాటలు, గొడవలు, దొంగతనాలు, ల్యాండ్ మాఫియా, భూములను ఆక్రమించడం, నకిలీ పత్రాలను సృష్టించడం లాంటివి తిరిగి మొదలుపెట్టిన వారిపై పిడి యాక్టర్ నమోదుకు సైతం వెనకాడ బోనని హెచ్చరించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో కత్తులతో పోస్టులు పెట్టడం, రెచ్చగొట్టడం, రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ ప్రజలను భయభ్రాంతులను గురి చేయడం, లాంటివి చేస్తే సహించేది లేదని తెలిపారు. నేరాలు లేని సమాజాన్ని తయారు చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. రాత్రి సమయాలలో అనవసరంగా బయటకు తిరగవద్దని సూచించారు. జిల్లాలో గత సంవత్సరం 1300 పైగా రౌడీ షీట్స్ సస్పెక్ట్ షీట్స్ నమోదు అయి ఉండగా వాటిలో సత్ప్రవర్తనగా ఉన్న 500 షీట్స్ తొలగించడం జరిగిందని, నూతనంగా 300 జత చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రతివారం పోలీసులు పిలిచినప్పుడు, ఇంటికి వచ్చినప్పుడు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్, ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్రవర్ధన్, సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కే ఫణిధర్, కర్ర స్వామి, ఎస్సైలు విష్ణువర్ధన్, అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో యథేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు

- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- రెచ్చిపోతున్న మట్టి, ఇసుక మాఫియా

**మంచిర్యాల, మే 16 (తెలంగాణ వాణి):**
జిల్లాలో మట్టి, ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పంట భూములను చదును చేస్తున్నామని కొందరు దర్జాగా మట్టి దందాను కొనసాగిస్తున్నారు. జిల్లాలో మట్టి మాఫియా ఈ అక్రమ తవ్వకాలు జోరుగా చేపడుతున్నారు. పంట భూముల్లో చదును చేస్తున్నామని చెప్పి కొందరు గుట్టుగా మట్టి దందా సాగిస్తున్నారు. భూమిని విచ్చలవిడిగా యంత్రాలతో తోడేస్తున్నారు. రైతుల మాటున ప్రభుత్వం నుండి అనుమతులు పొంది, ఇష్టానుసారంగా మట్టిని తరలించి, సొమ్ము చేసుకుంటున్నారని, రోజుల తరబడి వందల కొద్దీ ట్రిప్పులు అవసరమైన వారికి రవాణా చేస్తూ, నగదుగా మార్చుకుంటున్న విషయం బహిరంగ రహస్యమే. రైతులకు సాగు యోగ్యం కోసం ఇచ్చిన సడలింపును ఆసరా చేసుకొని, అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలించి, లక్షలు గడిస్తున్నారు. ఆపాల్సిన ఇరిగేషన్, ఇతర ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం చోద్యం చూస్తున్నారు.

### కాసులు కురిపిస్తున్న చెరువు మట్టి

జిల్లాలోని నెన్నెల మండలం అవడం చెరువులో జరుగుతున్న మట్టి తవ్వకాలపై ఇప్పటికే అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎవరి ప్రయోజనం కోసం చెరువు మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్నారనే చర్చ గ్రామంలో జోరుగా సాగుతోంది. చెరువు పూడికతీత పేరుతో తవ్వుతున్న మట్టిని భారీ స్థాయిలో జిల్లాలోని మందమర్రి ప్రాంతంలోని ఇటుక బట్టీ లకు తరలిస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ వ్యవహారం వెనుక ఆర్థిక ప్రయోజనాలు భారీగా ఉన్నాయా అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. గ్రామస్థుల కథనం ప్రకారం, చెరువు వద్ద రోజూ పదుల సంఖ్యలో లారీలు తిరుగుతున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు మట్టి లోడింగ్, రవాణా కొనసాగుతుండటంతో ఇది సాధారణ పూడికతీత పనులను మించి సాగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఒకవైపు చెరువు అభివృద్ధి పేరుతో పనులు జరుగుతున్నాయని చెబుతుండగా, మరోవైపు అదే మట్టి వాణిజ్య అవసరాలకు వినియోగమవుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువుల నుండి తీసిన పూడికతీత సారవంతమైన మట్టిని సమీప రైతులకు ఉచితంగా సరఫరా చేయాల్సి ఉంటుంది. ఈ మట్టి తవ్వకాల్లో ఎంత పరిమాణంలో పూడిక తీసి, మట్టిని తరలిస్తున్నారు, దాని



విలువ ఎంత, ఎవరికి అనుమతి ఇచ్చారు, ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తోంది, లేక ప్రైవేటు వ్యక్తులకే ప్రయోజనం చేకూరుతోందా వంటి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్రామసభ తీర్మానం లేకుండా, స్థానిక ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వకుండా పనులు చేపట్టడం పలు అనుమానాలకు తావిస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇటుక బట్టీలకు చెరువు మట్టికి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ఈ మట్టి వ్యాపారం లక్షల్లో సాగుతుందనే చర్చ సైతం స్థానికంగా జరుగుతోంది. ప్రజా అవసరాల కోసం ఉన్న చెరువులు కొందరికి ఆదాయ వనరులుగా మారుతున్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, భూమాతకు క్షోభను మిగిలిస్తున్నారు. పట్టించు కోవలసిన రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మాముళ్ల మత్తులో మాత్రం చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పల్లెకు గుండెకాయ వంటి చెరువును కాపాడవలసిన ప్రభుత్వ అధికారులు జిల్లాలో యదేచ్ఛగా జోరుగా అక్రమ మట్టి దందా జరుగుతున్నప్పటికీ జిల్లా యంత్రాంగం "మామూళ్లు"గా మత్తులో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఈ అక్రమ తవ్వకాలపై పలువురు సంబందిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు సమాచారమిచ్చిన స్థానిక కిందిస్థాయి సిబ్బంది సహకారంతో కొద్దిసేపు పనులు నిలిపివేసి, మరల యదేచ్ఛగా మట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. పై అధికారులను సైతం మభ్య పెట్టెలా కిందిస్థాయి సిబ్బంది వ్యవహరించే తీరుతో ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల్లో ఉన్న నమ్మకం సడలంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం పట్ల అక్రమ మట్టి రవాణా చేస్తున్నవారు సైతం అలుసుగా తీసుకొని, ప్రభుత్వ యంత్రాంగాన్ని కించపరిచేలా మాట్లాడడం కొసమెరుపు. కొన్ని సందర్భాల్లో కొంతమంది అధికారులు భూమి చదును చేస్తున్నారని, వారి పట్టా భూమిలో వారు తవ్వుకుంటున్నారు, మీకెందుకని చెప్పి, తప్పించుకోవడం పరిపాటిగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. కొంతమంది అధికారులకు అన్ని తెలిసిన పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. భూమి చదును కోసం మట్టిని అమ్ముకోవడం, వెంచర్లకు, ఫాంహౌస్లకు, ఇటుక బట్టులకు మట్టిని తరలించడం ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుపుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం రైతులు తమ భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు ఎత్తయిన గుట్టలు, కొండలు, ఎగుడు, దిగుడు నేలలను సమం చేసుకునేందుకు గనుల శాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఆ తవ్వకం సైతం నిబంధనల మేరకు నిర్ణీత లోతు మాత్రమే తవ్వాలి. భారీ కందకాలు తవ్వరాదు. కానీ ఇవేమీ మట్టిని అక్రమంగా తరలించే వారు పాటించడం లేదు. మట్టి మాఫియా సెలవు రోజుల్లోనే రెచ్చి పోతున్నారు. సెలవు రోజు కావడం అధికార యంత్రాంగం ఉండకపోవడంతో పట్టపగలే మట్టి తవ్వకాలను చేపడుతున్నారు. సెలవు రోజైతే ఎవరూ ఉండరని, అందుకే అదేరోజు మట్టి తవ్వకాలు జరపాలని సంబందిత కొంతమంది అధికారులు చెబుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. దాదాపు జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. జిల్లాలో చాలా ప్రాంతాల్లో యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు జరుపుతున్నారు. ట్రాక్టర్ లో మట్టిని పరిమితికి మించి నింపడంతో రోడ్లు పాడవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఎక్కువ కాలం నిలవాల్సిన రోడ్లు ఇలాంటి పనుల వల్ల త్వరగా పాడవుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో వాహనదారులు, పంటలు సమయంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ప్రభుత్వం రోడ్లు మరమత్తులు చేయడానికి అధికంగా ప్రజల సొమ్మును ఖర్చు చేయాలసివస్తుంది. కొందరి అక్రమార్కుల స్వార్థం కోసం ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేయడం మంచిదికాదని, ప్రకృతి పరంగా ఏర్పడిన మట్టిని తవ్వి అమ్మకాలు చేయడంతో పర్యావరణం దారుణంగా దెబ్బతింటుందని పలువురు విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా అటూ ఇసుక, ఇటూ మట్టి తవ్వకాలపై ఉన్నతాధికారులు స్పందించి, రెచ్చిపోతున్న ఇసుక, మట్టి మాఫియాపై ఉక్కుపాదం మోపి, పర్యావరణాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణ చేపట్టి పూర్తి వివరాలను ప్రజల ముందుంచాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా చెరువు మట్టి పేరిట ఎవరైనా అక్రమ లాభాలు పొందుతున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఆదిలాబాదు వ్యవసాయ మార్కెట్ యార్డ్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మిక తనిఖీ

**రైతులతో ముఖాముఖి, సమస్యల పరిష్కారానికి తక్షణ ఆదేశాలు జారీ**

**ఆదిలాబాద్, మే : 16 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
రైతులకు ఇబ్బందుకు కలగకుండా, మార్కెట్ యార్డులో సమస్యల పరిష్కారానికి తక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శనివారం ఆదిలాబాదు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన నేరుగా మాట్లాడి, కాంటా (తూకం) నిర్వహణ, పట్టీల జారీ, మార్కెట్‌లో మౌలిక వసతుల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదులపై సానుకూలంగా స్పందిస్తూ, మార్కెట్‌లో నెలకొన్న రద్దీని, రైతులపై ఉన్న భారాన్ని తగ్గించడానికి ప్రస్తుతమున్న కాంటాలకు అదనంగా మరో ఐదు కాంటాలను (తూకం కేంద్రాలను) తక్షణమే పెంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే, రైతులకు ఇబ్బంది కలగకుండా కజ్జర్ల, తలమడుగు గోదాములలో సైతం తగిన



ఏర్పాట్లను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా వృద్ధ రైతుల పట్ల అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి, మొదటి ప్రాధాన్యత ఇచ్చి, కాంటా పూర్తి చేయాలన్నారు. దీనితో పాటు మార్కెట్ యార్డ్‌లో రైతులకు కనీస వసతుల కల్పనలో ఎలాంటి అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. ఎండ తీవ్రత దృష్ట్యా రైతులకు నీడ కోసం అవసరమైన చోట టెంట్లు (షామియానాలు) ఏర్పాటు చేయాలని, స్వచ్ఛమైన త్రాగునీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. అలాగే, రాత్రి వేళల్లో రైతుల రక్షణ, వారి తెచ్చిన పంట దొంగతనాలకు గురికాకుండా ఉండేందుకు మార్కెట్ యార్డ్ పరిధిలో నైట్ సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రోజు 20 వేల గన్ని సంచులు మార్కెట్ కు రావడం జరుగుతుందని, అధిక మొత్తం లో మార్కెట్ కు జొన్న పంటను తీసుకు రావడం జరుగుతుందని, రవాణా, హమాలీల కొరత సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అంతకుముందు రాంపూర్ రోడ్ లో గల చాణక్య జిన్నింగ్ మిల్ లో 90 వేల బస్తాల సామర్థ్యం గల గోదామును కలెక్టర్ పరిశీలించి, అధికారులకు సిబ్బందికి దిగుమతి ప్రక్రియలో వేగం పెంచలన్నారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి గజానన్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ నూతన కమిషనర్‌గా లోకేష్ బాధ్యతలు స్వీకరణ...

**వేములవాడ,మే 16 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ మున్సిపల్ నూతన కమిషనర్‌గా నియమితులైన లోకేష్ శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం నుంచి నియామక ఉత్తర్వులు అందిన అనంతరం ఆయన మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. పట్టణ ప్రగతి, పారిశుధ్య నిర్వహణ, మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.కాగా, వేములవాడ మున్సిపల్ కమిషనర్‌గా లోకేష్ బాధ్యతలు స్వీకరించడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు మరియు పట్టణ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## వేములవాడలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

**పెరిగిన నిత్యావసరాలు, గ్యాస్, పెట్రోల్ ధరలను నియంత్రించాలని డిమాండ్**



**వేములవాడ,మే 16 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**

వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు నేతృత్వంలో జరిగిన ఈ ఆందోళనలో పెరిగిన గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్, మరియు నిత్యావసర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా నాయకులు గళమెత్తారు. ?ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ ప్రస్తుతం సామాన్య ప్రజలకు నిత్యావసర ధరలు అందుబాటులో లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులను కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొందని, ధరలు ఆకాశాన్నంటుతున్నా అందుకు అనుగుణంగా సామాన్యుల వేతనాలు పెరగకపోవడం దారుణమన్నారు. దీనివల్ల మధ్యతరగతి, పేద ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి వంట నూనె, గ్యాస్, పెట్రోల్, డీజీల్ వంటి నిత్యావసరాల ధరలను అదుపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ?ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు వావిలాల నర్సయ్య, తుపాకుల ఎల్లయ్య, రాగుల లింగం, కుమార్ తదితరులు పాల్గొని తమ మద్దతును తెలిపారు.

## శ్రీ షిర్డీ సాయిబాబా భజన మందిరంలో ఘనంగా 13వ వార్షికోత్సవ పూజలు

**పాల్గొన్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల దంపతులు**



**పాల్వంచ మే 16, (తెలంగాణ వాణి)**

13వ వార్షికోత్సవ సందర్భముగా పాతపాల్వంచలోని ప్రసిద్ధి చెందిన శ్రీ షిర్డీ సాయిబాబా భజన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు చిలుకూరి దినకరశాస్త్రి, దేవాలయం వ్యవస్థాపకులు ముత్యాల కోటేశ్వరరావు, కృష్ణవేణి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు గణపతి పూజ, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాలలో దేవాలయం వ్యవస్థాపకులు ముత్యాల కోటేశ్వరరావు, కట్టా శ్రీను, పాశం నాసరయ్య, కట్టా నర్సింహారావు, వెంకట కృష్ణ, గూడపాటి నాగేశ్వరరావు, ఉపశ్రీ, కృష్ణవేణి, జయలక్ష్మి, మాచవరపు లక్ష్మి, రాఘవమ్మ, కృష్ణకుమారి, మధురవాణి, సామ్రాజ్యం , విజయరాణి, స్వరూపరాణి, వరలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించిన సర్పంచ్, ఉప సర్పంచ్ , సెక్రెటరీ



**తల్లాడ, మే 16 (తెలంగాణ వాణి)**

మండలంలో అంజనాపురం గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో అత్యధిక మార్కులు ఎన్ లక్ష్మీ 571, వి ఉషశ్రీ 552, పి అక్షయ 541, యామిని సత్య శ్రీ 536, ఈ నందిని 535, ఎస్ సాయి 514, ఎన్ అయ్యప్ప 504, ఎన్ గిరి ప్రకాష్ 500, సాత్విక్ 508 విద్యార్థులు సాధించారు. వారిని అంజినాపురం సర్పంచ్ రాధ కృష్ణయ్య, ఉపసర్పంచ్ కేతినేని చలపతిరావు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంగా, కాదు ఇష్టంగా చదివితే మీ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోధించుతారని అన్నారు. అలాగే మీ తల్లిదండ్రుల కష్టం వృధా చేయకుండా ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బుక్స్, డిక్షనరీ లు బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, కిన్నెర వెంకటేశ్వరావు, కేతినేని వెంకట్రామారావు , కేతినేని నరేష్ , వాసం సత్యం , అనుమోలు కృష్ణయ్య, చందా శ్రీనివాస్ , తెల్లబోయిన మంగమ్మ , పాలవెల్లి సత్యవతి , అంకోలు కృష్ణ , బానోతు రామోజీ , అంకోలు జోగయ్య , సాయినేని రామారావు , అంకోలు వెంకన్న , పాముల ముత్యాలరావు , నల్లగొర్ల నరసింహ ,గోపి, ప్రవీణ్, మహేష్, ప్రకాష్, ఉపేంద్ర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వచ్చే ఖరీఫ్‌లో ‘సన్నాలు’ పండించండి

- **కలెక్టర్ కె. హైమావతి**
- **హుస్నాబాద్ మార్కెట్ కమిటీ గోదాముల పరిశీలన**

**సిద్దిపేట: మే16(తెలంగాణ వాణి ప్రతినిది)**

వచ్చే ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలోని రైతులందరూ సన్న రకం వరి ధాన్యం పండించేందుకు ముందుకు రావాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి పిలుపునిచ్చారు.శనివారం హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) గోదాముల్లో జరుగుతున్న వరి ధాన్యం దిగుమతి ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హుస్నాబాద్ మరియు అక్కన్నపేట మండలాలకు సంబంధించిన వరి ధాన్యాన్ని ఇక్కడి 5,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల రెండు గోదాముల్లో దిగుమతి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఒక గోదాము దాదాపు పూర్తిగా నిండిందని, రెండో గోదాములో ఉన్న ఖాళీ గన్నీ బ్యాగులను తక్షణమే వేరేచోటికి తరలించి, అందులోనూ



ధాన్యాన్ని నిల్వ చేయాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకే ప్రస్తుతం మార్కెట్ కమిటీ గోదాముల్లో ధాన్యం దిగుమతిని వేగవంతం చేసినట్లు ఆమె వివరించారు. మార్కెట్ కమిటీ పరిధిలోని హమాలీలు ఇక్కడే పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని, వారు వేరే ప్రాంతాలకు వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుపతి రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు.?గోదాం ప్రాంగణంలో కలెక్టర్ రైతులతో ప్రత్యేకంగా మాట్లాడారు. వచ్చే ఖరీఫ్‌లో సన్న వడ్లు పండించాలని, వీటికి ప్రభుత్వం అందించే బోనస్ కూడా లభిస్తుందని తెలిపారు. జిల్లాలో పండించే బియ్యం ఇక్కడి ప్రజల అవసరాలకు సరిపోవాలన్నారు.ప్రస్తుతం రేషన్ షాపుల్లో పంపిణీ చేసేందుకు సన్న బియ్యం సరిపోక ఇతర జిల్లాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని, ఈ పరిస్థితి మారాలంటే రైతులు సన్న వరి సాగు వైపు మొగ్గు చూపాలని సూచించారు. కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుపతి రెడ్డి, ఆర్డీవో రామ్మూర్తి,ఏసీపీ సదానందం,తహసీల్దార్ లక్ష్మారెడ్డి,తదితరులు ఉన్నారు

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**మంచిర్యాల,మే 16 (తెలంగాణ వాణి):**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అమలు చేయుటకు కార్యాచరణ విడుదల చేసిందని, ఇందులో భాగంగా జూన్ 15 వ తేదీ నుంచి 24వ తేదీ వరకు సంబంధిత సిబ్బందికి, అధికారులకు శిక్షణ, ఎన్యూమరేషన్ ఫారం ప్రింటింగ్ తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, జూన్ 25 వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయడం, ఫారం పూర్తి చేసిన తర్వాత తిరిగి తీసుకోవడం జరుగుతుందని, జూలై 24వ తేదీ లోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేయడం జరుగుతుందని, జూలై 31వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను



ప్రచురించడం జరుగుతుందని, జూలై 31వ తేదీ నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ, జూలై 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాల పరిష్కరణ, అక్టోబర్ 1వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం మొదలయ్యే నాటికి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్ సంబంధిత ఫారం 6, 7, 8 దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 మించి ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల సంబంధించిన బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని, బూత్ స్థాయి అధికారులకు వృద్ధ, అనారోగ్య, దివ్యాంగ ఓటర్ల నమోదు విషయంపై ప్రత్యేక శిక్షణ అందించాలని తెలిపారు. ఒకే కుటుంబం సంబంధించిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మీడియా, సోషల్ మీడియా ద్వారా వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించాలని, తప్పుడు ప్రచారాన్ని నిరోధించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురస్కరించుకొని జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సిబ్బందికి అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దారులు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వీకే వర్క్ షాప్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్**

**కొత్తగూడెం సింగరేణి, మే 16 (తెలంగాణ వాణి)**

ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కొత్తగూడెం ఏరియా లోని వీకే వర్క్షాప్ కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ డిమాండ్ చేశారు. శనివారం ఏరియాలోనివీ కే వర్క్ షాప్ లో పర్యటించిన ఆయన పిట్ సెక్రటరీ మధు కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. తొలుత పిట్ కార్యదర్శి మధు కృష్ణ ఆధ్వర్యంలో కార్మికులను కలిసి వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్క్ షాప్ కార్మికుల సమస్యలు తెలుసుకున్న బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ వెంటనే సంబంధిత అధికారి డి జి ఎం క్రిస్టోఫర్ తో భేటీ అయి ప్రధానంగా వర్క్ షాప్ కార్మికులకు ష్లేడె, పీహెచ్డీ లు ఇవ్వాలని, వర్క్ షాప్ లో మ్యాన్పవర్ పెంపు చేయాలని డిమాండ్ చేశారు. అధిక బరువులు లేపుటకు ఫోర్క్ లిఫ్టర్ వాహనాలు మరియు ఈ ఓ టి యంత్రాలను త్వరగా సమకూర్చాలని,వర్క్





షాప్ లో క్లర్క్ పోస్ట్ ఖాళీలు త్వరగా పూరించాలని కోరారు. ఏరియా వర్క్ షాప్ కార్మికులు కొత్తగూడెం, ఇల్లందు, సత్తుపల్లి ఏరియా లకు సంబంధించిన బ్రేక్డౌన్ పనులు మరమత్తులు చేసి సకాలంలో అందిస్తున్నారని వారిని ప్రోత్సహిస్తూ ష్లేడే లు పీహెచ్డీ లు తప్పకుండా ఇవ్వాలని కోరారు.సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన డి జి ఎం క్రిస్టోఫర్ మాట్లాడుతూ కార్మికుల ష్లేడె లు, పీహెచ్డీ ల కొరకు సంబంధిత అధికారుల తో మాట్లాడి సమస్య పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలోఆఫీస్ బేరర్ గుమ్మడి వీరయ్య, పిట్ కమిటీ సభ్యులు కరుణాకర్, మెంగని రోషన్, వర్క్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిపై న్యాయపోరాటం చేస్తున్న కూతురు

**పసుపు కుంకుమ బహుమతిగా ఇచ్చిన స్థలంపై డబల్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న తండ్రి**

**కల్లూరు, మే 16 (తెలంగాణ వాణి)**

ఖమ్మం జిల్లా కల్లూరు మండలం స్థానిక నివాసి అయినా లక్కినేని రమేష్ సతీమణి పద్మజ..తన తండ్రి గారైన ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ ఎన్టిఆర్ జిల్లా తిరువూరు నివాసి అయినా అతను సర్వే నంబర్ 152 చింత గూడెం గ్రామ రెవిన్యూ లో 3=00 మూడు ఎకరాల సాగు భూమి మెట్ట పసుపు కుంకుమ క్రింద బహుమతిగా మామిడి నాటిన స్థలం సాగు భూమి రాసి ఇచ్చి రిజిస్ట్రేషన్ చేశారు. కాగా రైతు సర్వే సంబర్ 152 సాగు భూమి ప్రక్కనే ఉన్నా 153/అ /1 లో కొందరికి ఇండ్ల స్థలాలకు విక్రయించి సొమ్ము చేసుకుకున్న సంగతి తెలిసిందే. అదే క్రమంలో మరీ కొందరికి కుంటలు చొప్పున మరికొంత భూమి స్థానికులకు విక్రయిశీచిండు అంటూ మాకు డబుల్ రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిండు అంటూ కొందరు స్థానికులు డాక్యుమెంట్లు చూపిస్తూ మీడియా ముందు వారి గోడు





వినిపించారు. ఇందులో మరో ట్విస్ట్ ఏమిటంటే యిదే 153/అ /1 నాకు లో సాగు భూమి ఉంది అంటూ బై నంబర్లు వేసి తప్పుడు పద్దతిలో లేని భూమికి ఇండ్ల స్థలాలకు సాగు భూమిగా పాసు పుస్తకం పొంది రైతు బందు..రైతు భరోసా..రైతు ఋణములు పొందుతూ ప్రభుత్వన్నీ..బ్యాంకులను బురిడీ కొట్టించిన మహా ఘనుడు మా మామా అంటూ అల్లుడు రమేష్ కూతురు పద్మజ ఆరోపిస్తున్నారు. ఈ తప్పుడు పద్ధతులకు వత్తాసు పలుకుతున్న, ముత్త గూడెం, కొందరు స్థానిక పెద్దలు చేసిసినా తప్పిదాలు ఆడిన అబద్దాలు ఘనకార్యలు పూర్తి ఆధారాలతో మీ ముందు ఉంచేందుకు మేమూ సిద్ధం అంటున్న బాధిత పిర్యాదీ దారులు..ఒకే భూమికి డబుల్..ట్రిబుల్..రిజిస్ట్రేషన్ చేయడం యంత వరకు సమంజసం అంటూ ఆరోపిస్తున్న అల్లుడు కూతురు.. ఏది న్యాయము అన్యాయము వేచి చూడాలి.?

# రూప శ్రీ కి గురువుల ఆర్థిక చేయూత ఆదర్శనీయం..!

**తల్లాడ, మే 16 (తెలంగాణ వాణి)**

గురువు అంటే కేవలం జ్ఞానాన్ని పంచేవాడు మాత్రమే కాదు కష్టకాలంలో కంటి తుడుపుగా మారి జీవితాన్ని నిలబెట్టే దైవ స్వరూపం అని ఈ ఉపాధ్యాయులు నిరూపించారు. విద్యార్థిని అనారోగ్యాన్ని తమ ఇంటి బిడ్డ కష్టంగా భావించి ఉపాధ్యాయులంతా ఒక్కటై అందించిన ఈ ఆర్థిక సాయం కేవలం ధనం కాదు.. ఆ బాలికకు ప్రసాదించిన పునర్జన్మ తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన మొగునూరి కృష్ణ, యశోద దంపతుల కుమార్తె రూప శ్రీ బిల్లుపాడు ఎంపీపీఎస్ లో నాలుగో తరగతి చదువుతుంది. రూపాశ్రీ ఇటీవల ప్లేట్లెట్స్ తగ్గిపోయి తీవ్రమైన అనారోగ్యానికి గురై హైదరాబాదులో నిలోఫర్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటుందని విషయం తెలుసుకున్న మండలానికి చెందిన ఉపాధ్యాయులు పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో శనివారం ఆ విద్యార్థిని రూ.86 వేల ఆర్థిక సహాయాన్ని మండల విద్యాశాఖ అధికారి నెమ్మకంటే దామోదర ప్రసాద్ చేతుల మీదుగా రూప శ్రీ కుటుంబ సభ్యులకు అంద ˇజేశారు. తోటి వారికి సహాయం చేయడంలోనే నిజమైన తృప్తి ఉందనే విషయాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చూపించిన ఉపాధ్యాయుల ఉదారత అందరికీ ఆదర్శనీయమని మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ మండల అధ్యక్షులు ఉంగరాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అద్దంకి గోపాలకృష్ణ,



ఉపాధ్యాయులు రామారావు, గ్రామస్తులు లాజర్, తదితరులు పాల్గొన్నారు.

# మహాకాళిలో రోహిత్ సరాఫ్



బుల్లితెర ధారావాహికలతో పాటు పలు విజయవంతమైన చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఉత్తరాది యువతలో క్రేజ్ సంపాదించుకున్నారు రోహిత్ సరాఫ్. తాజాగా ఆయన డివోషనల్ ఫాంటసీ థ్రిల్లర్ 'మహాకాళి'లో కీలక పాత్ర పోషిస్తున్నారు. పూజా కొల్లూరు దర్శకత్వంలో 'హను-మాన్'ఫేం ప్రశాంత్‌వర్మ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నిర్మాణ దశలోనే ఆసక్తిని రేకెత్తిస్తున్నది. అక్షయ్‌ఖన్నా, భూమిశెట్టి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచాయి. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా భారతీయ ఆధ్యాత్మిక, పౌరాణిక మూలాలతో ముడిపడిన కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతున్నది. ఇందులో రోహిత్ సరాఫ్ పాల్గొంటున్నారు. ఈ సినిమాలో భాగం కావడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తన సోషల్‌మీడియా ఖాతాలో ఓ పోస్టర్‌ను పంచుకున్నారు.

# రామ్ బుజ్జి మైదానంలో అడుగుపెడితే!



అగ్ర కథానాయకుడు రామ్‌చరణ్ నటిస్తున్న పానిండియా రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీప్రియులంతా ఆతృతగా ఎదురుచూస్తున్నారు. పానిండియా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే విజువల్ వండర్‌గా దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. వెంకట సతీశ్ కిలారు నిర్మాత. ఈ నెల 18న ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ని ముంబయిలో ఘనంగా విడుదల చేయనున్నారు. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానుంది.వీశీజఅవం ఈ నేపథ్యంలో ఇందులో 'మీర్జాపూర్'ఫేం దివ్యేందుశర్మ పోషిస్తున్న 'రామ్ బుజ్జి' పాత్రను పరిచయం చేస్తూ ఓ వీడియోను శుక్రవారం మేకర్స్ విడుదల చేశారు. క్రికెట్ మైదానంలో రామ్‌బుజ్జి ఎంట్రీ ఇచ్చిన తీరు, అతని బాడీ లాంగ్వేజ్, రగ్గ్‌డ్ యాటిట్యూడ్.. ఇవన్నీ పాత్రలోని ఇంటెన్సిటీని, కథలోని ప్రాముఖ్యతను ఆవిష్కరిస్తున్నాయి. జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రానికి కెమెరా: రత్నవేలు, సంగీతం: ఏఆర్ రెహమాన్, సమర్పణ: మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్, నిర్మాణం: వృద్ధి సినిమాస్.





# 'పెద్ది' ప్రమోషన్లకు జాన్వీ దూరం .. ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన ప్రచారం!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ లెజెండరీ నటి శ్రీదేవి వారసురాలిగా సినీ రంగంలోకి అడుగుపెట్టి మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ, ఇప్పటివరకు భారీ కమర్షియల్ విజయాన్ని మాత్రం అందుకోలేకపోయింది. బాలీవుడ్‌లో పలు చిత్రాల్లో నటించిన జాన్వీ, ఇప్పుడు తన ఫోకస్‌ను తెలుగు సినిమాలపై ఎక్కువగా కేంద్రీకరిస్తోంది. ప్రస్తుతం ఆమె నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ పెద్ది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కిస్తున్న ఈ భారీ పాన్ ఇండియా స్పోర్ట్స్ డ్రామాలో జాన్వీ గ్రామీణ యువతిగా కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్‌లలో ఆమె లుక్‌కు మంచి స్పందన లభించింది. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన మరో వార్త సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఓ ప్రముఖ దినపత్రిక ప్రచురించిన కథనం ప్రకారం, జాన్వీ కపూర్ 'పెద్ది' ప్రమోషన్లకు పూర్తిగా దూరంగా ఉండాలని నిర్ణయించుకుందనే ప్రచారం జరుగుతోంది. భారీ రెమ్యూనరేషన్ కారణంగానే ఆమె ఈ ప్రాజెక్ట్‌కు అంగీకరించిందని, సినిమాలో తన పాత్రకు అంత ప్రాధాన్యత లేదనే భావనతో ప్రమోషన్లలో పాల్గొనాలనే ఆసక్తి చూపడం లేదని ఆ కథనం పేర్కొంది. అయితే ఈ వార్తలపై చిత్ర యూనిట్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ ఈ ప్రచారం నిజమైతే, అది జాన్వీ కెరీర్‌పై ప్రభావం చూపే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే 'పెద్ది' వంటి భారీ పాన్ ఇండియా చిత్రంతో ఆమెకు దక్షిణాదిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా మరింత గుర్తింపు దక్కే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలుగు ప్రేక్షకుల్లో బలమైన మార్కెట్‌ను సంపాదించుకోవడానికి ఈ సినిమా కీలకంగా మారనుంది. ప్రస్తుతం జాన్వీ చేతిలో పెద్దగా హై-ప్రొఫైల్ ప్రాజెక్టులు లేని నేపథ్యంలో, 'పెద్ది' విజయం ఆమెకు టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాలను తెచ్చిపెట్టే అవకాశముంది. అందుకే ఈ సినిమా ప్రమోషన్లలో చురుకుగా పాల్గొనడం ఆమె కెరీర్‌కు ప్లస్ అవుతుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా రిలీజ్ సమయం దగ్గరపడుతున్న కొద్దీ హైప్ మరింత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో జాన్వీ చివరకు ప్రమోషన్లలో పాల్గొంటుందా లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది

# గంగానదిలో అండర్ వాటర్ సీక్వెన్స్?

అగ్ర హీరో మహేశ్‌బాబు, దిగ్దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ 'వారణాసి' చిత్రం దేశంలో రూపొందుతున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీస్‌లో మొదటి స్థానంలో ఉంటుంది. ప్రస్తుతం ఈ సినిమాలోని భారీ అండర్ వాటర్ యాక్షన్ సీక్వెన్స్‌ని కాశీలో చిత్రీకరిస్తున్నారు దర్శకుడు రాజమౌళి. నిజానికి ఈ సన్నివేశాలను హైదరాబాద్‌లోనే షూట్ చేయాలనుకున్నారాయన. గగన్‌పహాడ్ పరిసరాల్లో ఇందుకోసం ఓ భారీ కొలను కూడా నిర్మించారు. దీనికోసం దాదాపు 150 ట్యాంకర్ల నీళ్లు అవసరం కావడంతో జలమండలికి నిర్మాతలు లేఖ రాశారు. వేసవి కావడం చేత అంత నీరు ఇవ్వలేమంటూ ప్రభుత్వం 'వారణాసి' యూనిట్‌కి షాకిచ్చింది. దాంతో షూటింగ్‌ని కాశీకి షిఫ్ట్ చేశారు రాజమౌళి. అక్కడి గంగానదిలోనే అండర్ వాటర్ యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరిస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ సీక్వెన్స్ సినిమా హైలైట్స్‌లో ఒకటిగా నిలుస్తుందని సమాచారం.వీశీజఅవం ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్ర పోషిస్తున్న విషయం విదితమే. ఈ చిత్రానికి కథ: వి.విజయేంద్రప్రసాద్, ఎస్ఎస్ కాంచి, మాటలు: దేవ కట్టా, కెమెరా: పీఎస్ విందా, సంగీతం: ఎంఎం కీరవాణి, నిర్మాతలు: కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ, నిర్మాణం: శ్రీదుర్గా ఆర్ట్స్.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com